

3 లో..

గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాపై రూ.20వేలు తగ్గింపు



NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక




3 లో..

వారివో మోటార్ నుంచి హైస్పీడ్ సిఆర్ఎక్స్ స్కూటర్



తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, ఆదివారం 15-09-2024 సంపుటి : 15 సంచిక : 84, పేజీలు 12 వెల : 4/-




## ఈ నెల20న తెలంగాణ కేబినెట్ భేటి

- కీలక అంశాలపై నిర్ణయం తీసుకునే ఛాన్స్
- హైడ్రాకు చట్టబద్ధతపై చర్చ
- కొత్త గ్రామ పంచాయితీలు ఏర్పాటు
- రైతు భరోసాలే కేబినెట్ అజెండా..

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఈ నెల 20న తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం ఈ నెల 20న సాయంత్రం 4 గంటలకు క్యాబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ కేబినెట్ లో ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశంలో కోర్టు తీర్పుపై, హైడ్రాకు చట్టబద్ధత అంశం, అలాగే 2 లక్షల రుణాల మాఫీ చెల్లింపు, 200 గ్రామ పంచాయతీల ఏర్పాటు, ఆర్డినెన్సు రైతు భరోసాపై కేబినెట్‌లో చర్చించనున్నారు. వీటిపై చర్చించి విధి విధానాలపై ఖరారు చేయనున్నారు.

## యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం.. మంత్రి శ్రీధర్ బాబు



మంథని, నీలగిరి వార్త ప్రతినిధి

యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో గిట్లస్ హబ్ వద్ద హైదరాబాద్‌కు చెందిన సెంటిలియన్ నెట్‌వర్క్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్‌వేర్ కంపెనీ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ పరిశ్రమల స్థాపనతో మంథని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, ఉన్నత విద్యనభ్యసించి సాఫ్ట్ వేర్ రంగంలో రాణించేలా విద్యార్థులు, యువతకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. అనంతరం కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ నాలుకలు కూడా కోస్తాం.. : జగ్గారెడ్డి

హైదరాబాద్ : నీలగిరి వార్త ప్రతినిధి

తమ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వాళ్ల నాలుకలు కోస్తారని ఆ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కేటీఆరే కాదు ఆయన బాబు కేసీఆర్ నాలుక కూడా కోస్తామని హెచ్చరించారు. రేవంత్ పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో జగ్గారెడ్డి ఈమేరకు స్పందించారు. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ ను చెడగొట్టాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ పై మండిపడ్డారు. వినాయక నిమజ్జన ం కార్యక్రమాన్ని డిస్టర్బ్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని విమర్శిం చారు. పోలీసులు వినాయక నిమజ్జనం బందోబస్తు చూసుకోవాలా? లేక బీఆర్ఎస్ నేతల పంచాయతీ చూసుకోవాలా? అని ప్రశ్నించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల గొడవ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని అన్నారు. హరీశ్ రావు నీకు సిగ్గుందా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. తెలం గాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత ప్రాంతీయతత్వాన్ని ఎందుకు రెచ్చగొడు తున్నారని మండిపడ్డారు.



# అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం..



పేజీ 2లో

- 2029 కల్లా 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన
- వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ పవర్
- పత్తిపాక రిజర్వాయర్‌కు నిధులు
- పదివేల కోట్లతో రామగుండంలో విద్యుత్ ఉత్పాదన కేంద్రం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా చేసి తీరుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 15రోజుల్లో 18వేల కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని, త్వరలోనే ప్రతి రైతు ఖాతాలో రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.



జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందన్నారు ప్రధాని మోదీ. ఇప్పటికే ఉగ్రవాదంపై పోరు ప్రారంభించామని, త్వరలో ఆ భూతాన్ని శాశ్వతంగా నిర్మూలిస్తామని చెప్పారు.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు దోడాలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ అందమైన ప్రాంతాన్ని నాశనం చేసిన రాజవంశ రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రతిపాదించిందన్నారు."స్వాతంత్ర్యం తర్వాత, జమ్మూ , కాశ్మీర్ విదేశీ శక్తుల లక్ష్యంగా మారిందన్నారు మోదీ.

# ఉగ్రవాదాన్ని అంతం చేస్తాం.. మోడీ

## దోడా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ శపథం

పేజీ 2లో

# 'హైడ్రా'కు చట్టబద్ధత ...

## అసెంబ్లీలో త్వరలో బిల్లు.. రంగనాథ్



హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

జీవో 99 ద్వారా జులై 19న హైడ్రా ఏర్పాటు చేశారని ఆ సంస్థ కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్యనిర్వాహక తీర్మానంతోనే సంస్థ ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. హైడ్రా చట్టబద్ధతపై ప్రభుత్వం పని చేస్తున్నదని, వచ్చే నెల రోజుల్లోగా అందుకు సంబంధించి పూర్తి విధివిధానాతో ఆర్డినెన్స్ విడుదల చేస్తారని తెలిపారు.హైడ్రాకు త్వరలోనే విశేష అధికారాలతో పాటు ఆరు వారాల తరువాత అసెంబ్లీ 'హైడ్రా' బిల్లు రాబోతోందని పేర్కొన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో మున్సిపాలిటీలు, నీటి పారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. గ్రే హౌండ్స్, టాస్క్‌ఫోర్స్ తరహాలో తాము పని చేసామని రంగనాథ్ వెల్లడించారు. చెరువుల పరిరక్షణ ధ్యేయంతోనే తమ పని విధానం ఉంటుందని ఆయన వెల్లడించారు.. కొత్తగా ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు కొనుగోలు చేసేవారు డాక్యుమెంట్ లు పూర్తిగా పరిశీలించుకోవాలని కోరారు.. అనుమానాలు ఉంటే సంబంధిత కార్యాలయాంలో వివరాలు తెలుసుకోవాలని సూచించారు..



# హైదరాబాద్‌పై రేవంత్ కక్ష

- ప్రతీకారంతోనే హైడ్రాతో కూల్చివేతలు
- ఒక్క సీటు కూడా రాలేదని అసూయ
- లోకల్ ,నాన్ లోకల్ అంటూ రేవంత్ చెత్త రాజకీయం
- హైదరాబాద్ లో ఉన్న వాళ్లందరూ మా వాళ్లే
- పిఎసి పదవీ కోసం అరికాపూడి కాంగ్రెస్‌లోకి జంప్
- ఆయన కేమో పోలీస్ ఎస్కార్ట్
- మా వాళ్ల పైన దాడులు, గృహనిర్బంధాలు
- రేవంత్‌పై విరుచుకుపడ్డ కెటిఆర్

పేజీ 2లో

## ఏకేజీ భవన్‌లో సీతారాం ఏచూరికి పలుపురు నివాళి

హైదరాబాద్:నీలగిరి వార్త ప్రతినిధి

దేశ రాజధాని శనివారం విప్లవ వీరుడికి నివాళు లర్పిస్తుంది. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి, వామపక్ష ప్రగతిశీల ఉద్యమాల నాయకుడు సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని ఉదయం 11 గంటలకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయం ఏకేజీ భవన్ కు తీసుకువచ్చారు. పార్టీ నేతలు ఇతర పార్టీల నేతలు, ప్రజలు కర్యకర్తల సందర్శనార్థం మధ్యాహ్నం 3 గంటల వరకు ఏకేజీ భవన్‌లో ఉంచనున్నారు. ఏకేజీ భవన్ లో తొలుత పార్టీ పోలిట్ బ్యూరో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికాయానికి నివాళు లర్పించింది. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, బీజేపీ జాతీయా అధ్యక్షుడు జేపీ నడ్డా, కేరళ సీఎం పినరాయి విజయన్, వివిధ ప్రజా సంఘల జాతీయ నాయకులు, అప్ సీనియర్ నాయకులు మనీష్ సిసోడియా, యన్ సీ పీ అధినేత శరత్ పవార్, తదితరులు నివాళులర్పించారు.



## ఉగ్రవాదాన్ని అంతం చేస్తాం.. మోడీ

### దోడా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ శపథం

జమ్మూ: నీలగిరి వార్త ప్రతినిధి

జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందన్నారు ప్రధాని మోదీ. ఇప్పటికే ఉగ్రవాదంపై పోరు ప్రారంభించామని, త్వరలో ఆ భూతాన్ని శాశ్వతంగా నిర్మూలిస్తామని చెప్పారు.. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నేడు దోడాలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ ఈ అందమైన ప్రాంతాన్ని నాశనం చేసిన రాజవంశ రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రతిపాదించిందన్నారు."స్వాతంత్ర్యం తర్వాత, జమ్మూ , కాశ్మీర్ విదేశీ శక్తుల లక్ష్యంగా మారిందన్నారు మోదీ. అలాగే రాజవంశ రాజకీయాలు ఈ అందమైన ప్రాంతాన్ని సర్వనాశనం చేశాయని మండిపడ్డారు.. రాజకీయ రాజవంశాలు తమ పిల్లలను ప్రాజెక్ట్ చేసి కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వలేదని ఇటు మహబూబా ముఫ్తీ, అబ్దుల్ ఫరూఖ్ ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు.రెండు జండాలు, రెండు రాజ్యాంగాల వ్యవస్థలను రద్దు చేసి కశ్మీర్ కు సంపూర్ణ స్వాతంత్ర దేశంగా మార్చిన ఘనత మాదేనన్నారు.. 370 అర్టికల్ ను రద్దు చేసి కశ్మీర్ పండిట్లకు స్వేచ్ఛ కలిపించింది తామేనని చెప్పారు మోదీ.. ఇప్పటి వరకు ఈ రాష్ట్రాన్ని పాలించిన వారు తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు.. వాళ్లు మాత్రమే ఎదిగారని, ప్రజలు మాత్రం దిగువ స్థాయిలోనే ఉన్నారని అన్నారు మోదీ.. అందుకే తాము 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై తమ దృష్టి సారించామన్నారు.. తామ గెలిస్తే కశ్మీర్ ను మరింత అభివృద్ధిపదంలో నడుపుతామని మోదీ హామీ ఇచ్చారు. అంతకు ముందు మోదీ దోడాలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు..

**భారీ భద్రత 42 ఏళ్ల తర్వాత ప్రధాని హోదాలో పర్యటన ..**

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కిష్త్వాడ్, ఉధంపుర్, పూంఛ్, రాజౌరీ జిల్లాల్లో యాంటీ టెర్రర్ ఆపరేషన్లను మరింత పెంచినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ ప్రాంతాల్లో వరుసగా రెండోరోజు గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. గత 42ఏళ్లలో భారత ప్రధాని జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ జరగనుంది. చీనాబ్ లోయలోని కిష్త్వాడ్, రాంబన్, దోడాతో పాటు దక్షిణ కశ్మీర్ జిల్లాల్లోని మొత్తం 24 స్థానాలకు పోలింగ్ జరగనుంది.

## హైదరాబాద్‌పై రేవంత్ కక్ష

ప్రతీకారంతోనే హైడ్రాతో కూల్చివేతలు

ఒక్క సీటు కూడా రాలేదని అసూయ

లోకల్ ,నాన్ లోకల్ అంటూ రేవంత్ చెత్త రాజకీయం

హైదరాబాద్ లో ఉన్న వాళ్లందరూ మా వాళ్లే

పిఎసి పదవీ కోసం అరికాపూడి కాంగ్రెస్ లోకి జంప్

ఆయన కేమో పోలీస్ ఎస్కార్ట్

మా వాళ్ల పైన దాడులు, గృహనిర్భంధాలు

రేవంత్ పై విరుచుకుపడ్డ కెటిఆర్

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

హైదరాబాద్‌లో ఉన్న ప్రజలందరూ మా వారే అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ప్రాంతీయతత్వంపై దాడులు గతంలోనూ లేవని ఇప్పుడూ ఉండవని అన్నారు. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ ప్రజలు అండగా నిలిచారని తెలిపారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అమెరికా నుంచి హైదరాబాద్ చేరుకున్న కెటిఆర్ నేడు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు.. కొన్ని రోజులుగా జరుగుతున్న వివాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని కౌశిక్ కు భరోసా ఇచ్చారు..

### చేతకాని ముఖ్యమంత్రి వల్లే దాడులు..

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అరికాపూడి గాంధీ అనుచరులు పోలీస్ ఎస్కార్ట్ తో తమ ఎమ్మెల్యే పై దాడి కి వచ్చారన్నారు. పదేండ్ల లో ఎప్పుడు ఈ రకమైన దాడులు జరగలేదని అన్నారు.. చేతకాని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరగకుడని పని ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు.

### రేవంత్‌ది చిల్లర రాజకీయం

అరికాపూడి గాంధీకి పోలీస్ ఎస్కార్ట్ ఇచ్చి మా వాళ్ళను హౌజ్ అరెస్ట్ చేశారని మండిపడ్డారు కెటిఆర్ . ప్రాంతీయ తత్వం ను చిల్లర ముఖ్యమంత్రి రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. పదేండ్లు హైదారాబాద్ ప్రశాంతంగా ఉంది.హైదారాబాద్ లో తమకు అత్యధిక సీట్లు ఇచ్చారని,..అందుకే రేవంత్ హైదారాబాద్ ప్రజల మీద కక్ష పెట్టుకున్నారని ఆరోపించారు.. హైదారాబాద్ ప్రజల మీద రేవంత్ రెడ్డి పగ పట్టి. అందుకే హైడ్రా పేరిట కూల్చుతున్నారని మండిపడ్డారు రేవంత్.

### ఢిల్లీకి 22 సార్లు వెళ్లావ్..ఏం పీకావ్

22 సార్లు డిల్లికి ఇక్కడికి రేవంత్ తిరిగారని, .ఏమి పికడానికి వెళ్ళారని నిలదీశారు. . హైదారాబాద్ లో శాంతి భద్రతల కంట్రోల్ లో లేవన్నారు. అరికాపూడి గాంధీ ఏ పార్టీ లో ఉన్నావు చెప్పాలని డిమాండ్ చేశారు కెటిఆర్ పార్టీ మారిన అని చెప్పిన నాయకులు ఎక్కడ ఉన్నారో చెప్పండని రేవంత్ ను నిలదీశారు..మీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులతో చాలా మందితో కొట్లాడామన్నారు. రాజశేఖర్ రెడ్డి చంద్రబాబుతో కొట్లాడినం నువ్వెంత బుల్లబ్బాయి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కౌశిక్ రెడ్డి ఇంటి మీద దాడికి ప్రోత్సాహం ఇచ్చిన పోలీస్ ల మీద కోర్టుకు వెళుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోసం ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

### ఆ పదవి కోసం కాంగ్రెస్ లో చేరావా.

దిక్కుమాలిన పీఏసీ పదవి కోసం కాంగ్రెస్‌లో చేరావా అంటూ అరికాపూడి గాంధీని కెటిఆర్ ప్రశ్నించారు.. తాజాగా తాను బిఆర్ఎస్ లోనే అంటుంటే నిజయోకవర్గ ప్రజలే నవ్వుకుంటున్నారని అన్నారు.. ఒక్కసారి నియోజకవర్గ ప్రజలను అడిగితే గాంధీ ఏపార్టీలో ఉన్నాడో చెబుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. గాంధీని హౌజ్ అరెస్ట్ చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం లో హేడ్ లైన్ మేనేజ్మెంట్ నడుతుందన్నారు. అసమర్థుడు జీవన్ యాత్ర లాగా పాలన నడుస్తుందని తెలిపారు. వంద రోజులలో అన్ని చేస్తామని చెప్పారు చేయలేదన్నారు.

### ఉద్యోగాలు లేవు..రుణమాఫీ కాదు..

2 లక్షల ఉద్యోగాలు 2 లక్షల రుణమాఫీ మహిళలకి 2500 ఇస్తామని చెప్పి రాష్ట్రం లో అన్ని వర్గాలనీ రేవంత్ మోసం చేశారన్నారు కెటిఆర్ . బీఆర్ఎస్ నాయకులకు సమాధానం చెప్పలేక అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే ల కాళ్ళు ఏళ్ళు పట్టుకుని కాంగ్రెస్ లో జాయిన్ చేసుకున్నారన్నారు. 10 మంది ఎమ్మెల్యేలు వచ్చారు మిగతా వాళ్ళు కూడా వస్తారని కాంగ్రెస్ నేతలు అన్నారని తెలిపారు. పిరయింపు దారుల పై స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్నారు. పిరాయింపు చట్టం కిందికి వస్తుందని పార్టీ మారిన ఎమ్మెల్యేలు భయపడుతున్నారని తెలిపారు. పిరాయింపు దారుల పై చర్యలు తీసుకోవాలని కెపి వివేకానంద గౌడ్,కౌశిక్ రెడ్డి స్పీకర్ కు పిర్యాదు చేశారన్నారు. పిరాయింపు దారుల పై హై కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు.

## అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం..

2029 కల్లా 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన

వ్యవసాయ పంప్ సెట్ లకు సోలార్ పవర్

పత్తిపాక రిజర్వాయర్‌కు నిధులు

పదివేల కోట్లతో రామగుండంలో విద్యుత్ ఉత్పాదన కేంద్రం

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ధర్మారం,నీలగిరి వార్త ప్రతినిధి

రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా చేసి తీరుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 15రోజుల్లో 18వేల కోట్ల రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదని, త్వరలోనే ప్రతి రైతు ఖాతాలో రెండు లక్షల రుణమాఫీ ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా రెండు లక్షల పైబడి రుణాలు తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింప చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కరెంటు ఉండదని అసత్యపు ప్రచారాలు చేశారని, అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలుగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. 2029 కల్లా 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన చేసి తీరుతామన్నారు. థర్మల్ పవర్ తో పాటు సోలార్, వింఢ్ పవర్ ఉత్పాదన చేసి దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణలో విద్యుత్ ఉత్పాదన పరిశీలించేందుకు పరిచే విధంగా చేసి తీరుతామన్నారు. రామగుండంలో పదివేల కోట్ల రూపాయలతో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన కేంద్రం పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. రైతులందరి వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ పవర్ అందించే విధంగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా 30గ్రామాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ పవర్ ప్రభుత్వం ఖర్చుతో అందజేస్తామన్నారు.రాష్ట్రంలోని రైతులు పంటతో పాటు కరెంటుతో ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటితో పాటు గ్రామాల్లోని ప్రజల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పత్తిపాక రిజర్వాయర్ అంశాన్ని బడ్జెట్ లో చేర్చామని, సర్వే పూర్తికాగానే నిధులు కేటాయిస్తామన్నారు. 6 గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తామని, ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంట్ బిల్లు ప్రారంభించామన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూ దానం చేసిన త్యాగధనులందరికీ పరిహారం తప్పనిసరిగా అందిస్తామన్నారు. బహిరంగ సభలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతంపై జగన్ దృష్టి

నలుగురు అధికార ప్రతినిధుల నియామకం

రోజా, యాంకర్ శ్యామలకు చోటు





అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఘోర ఓటమి, ఆ తర్వాత కీలక నేతలు పార్టీని వీడుతుండడంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులకు పార్టీలో కీలక బాధ్యతలను అప్పగించడం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను కూడా నియమించారు. నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలకూ స్థానచలనం కల్పించారు. తాజాగా పార్టీకి నలుగురు కొత్త అధికార ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావులను అధికార ప్రతినిధులుగా అపాయింట్ చేశారు. ఇదే జాబితాలో ప్రముఖ యాంకర్ శ్యామలకు కూడా చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వైసీపీ అధికార ప్రతినిధుల లిస్ట్ విడుదలైంది. అందులో మాజీ మంత్రి రోజా, యాంకర్ శ్యామల కూడా ఉన్నారు. మహిళా కోటాలో వారిద్దరికీ ప్రయారిటీ ఇచ్చారు జగన్. ఇప్పటికే వారికి ఫైర్ బ్రాండ్లు అనే పేరుంది. గత ఎన్నికల సమయంలో రోజా, శ్యామల.. ఇద్దరూ చంద్రబాబు, పవన్‌ని బాగా టార్గెట్ చేశారు. ఇప్పుడు కూడా వారికి అదే పని అప్పజెప్పారు జగన్. అధికార ప్రతినిధులుగా వైసీపీ నలుగురు పేర్లను ప్రకటించింది. భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్, రోజా, శ్యామల ఇందులో ఉన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో కీలక పదవుల్ని భర్తీ చేస్తున్న జగన్, తాజాగా అధికార ప్రతినిధుల విషయంలో వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. పదవులు లేకపోయినా పార్టీ వాయిస్ ని మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, గుడివాడ అమర్నాథ్.. వినిపిస్తున్నారు. వీరికి తోడు ఇప్పుడు అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. ఇటీవల పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న రవిచంద్రారెడ్డి సాక్షి ఛానెల్ లో పార్టీ పెద్దలను విమర్శించి కలకలం రేపారు. సజ్జల రామకృష్ణారెడ్డిని ఆయన టార్గెట్ చేశారు. ఆ తర్వాత ఇతర యూట్యూబ్ ఛానెళ్లలో కూడా అలానే మాట్లాడారు. దీంతో పార్టీ అలర్ట్ అయింది. రవిచంద్రారెడ్డిని దూరం పెట్టింది. మీడియా ఛానెళ్లలో చర్చలకు వెళ్లేవారి లిస్ట్ ని ప్రకటించింది. ఈ జాబితాలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులు.. వీరితోపాటు మరో 14 మంది పేర్లు ఉన్నాయి. వీరు మినహా ఇంకెవరూ వైసీపీ తరపున ప్యానెల్ డిస్కషన్స్ లో పాల్గొనకూడదని ఆదేశాలిచ్చారు. తాజాగా పార్టీ తరపున ప్రెస్ మీట్లు పెట్టేందుకు అధికారికంగా ప్రతినిధులను నియమించారు. మాజీ మంత్రి రోజా ఇటీవల పార్టీతో కాస్త గ్యాప్ మెయింటెన్ చేస్తున్నట్టు పుకార్లు ఉన్నాయి. ఆమధ్య ఢిల్లీలో జరిగిన ధర్నాకు కూడా ఆమె హాజరు కాలేదు. ఆ తర్వాత విదేశీ యాత్రలో ఉండగా విడుదలైన ఆమె ఫొటో ఒకటి వైరల్ గా మారింది. తాజాగా విజయవాడ వరదలపై రోజా చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. ఇటీవల ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులంతా జగన్ ని కలిశారు. రోజా కూడా ఆ మీటింగ్ లో ఉన్నారు. ఆ మీటింగ్ తర్వాతే రోజా పేరుతో కూడిన అధికార ప్రతినిధుల జాబితా విడుదలైంది. యాంకర్ శ్యామల గత ఎన్నికల సమయంలో వైసీపీ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ పై ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. వైసీపీ ఓటమి తర్వాత కూడా ఆమె పార్టీతోనే ఉన్నారు. ఈ క్రమంలో ఆమెకు జగన్ కీలక పదవి ఇవ్వడం విశేషం. సినీ ఇండస్ట్రీలో ఉన్న శ్యామల వైసీపీ స్పోక్స్ పర్సన్ గా ఉంటే.. అటు మెగా ఫ్యామిలీకి, ఇటు నందమూరి ఫ్యామిలీకి కూడా వ్యతిరేకంగా మాట్లాడాల్సిన సందర్భాలు రావొచ్చు. కానీ ఆమె ప్రతిపక్షంలో ఉన్న వైసీపీతోనే కలసి నడిచేందుకు నిర్ణయించుకున్నారు. మరి పార్టీ వాయిస్ ని ఆమె ఎంత గట్టిగా వినిపిస్తారనేది ముందు ముందు తేలిపోతుంది.

## ప్రతి బాధితుడిని ఆదుకోవాలనేదే ప్రభుత్వ లక్ష్యం

పారదర్శకంగా నష్ట వివరాల నమోదుకు రీవెరిఫికేషన్

ఈ నెల 15వ తేదీన ప్రభుత్వానికి నివేదిక అందిస్తాం

జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

విజయవాడ, నీలగిరి వార్త ప్రతినిధి

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల ముంపునకు గురై నష్టపోయిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేసి.. వారిని కష్టాల నుంచి గటెక్కించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నష్టాల వివరాలను నమోదు చేయడం జరిగిందని.. అత్యంత పారదర్శకంగా నివేదికలను రూపొందించి ఈ నెల 15న రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు ప్రత్యేక బృందాలతో రీవెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. ÷ుల్లా కలెక్టర్ డా. జి.సృజన శనివారం నగరంలోని సింగ్‌నగర్ వాంబే కాలనీ ప్రాంతంలో పర్యటించి నష్ట వివరాల డేటా రీవెరిఫికేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు నష్టాల నమోదు ప్రక్రియను దాదాపు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఏ కారణంచేతనైనా నష్టాల వివరాలు నమోదుకాని వారికి సంబంధిత సచివాలయాల ద్వారా మరో అవకాశం కల్పించి క్షేత్రస్థాయిలో ఎన్యూమరేషన్ బృందాలు పరిశీలించిన వివరాలను యాప్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. నష్ట వివరాలను నమోదుచేసి, నష్టపోయిన ప్రతి బాధితునికి సాయమందించి వారిని కష్టాల నుంచి గట్టెక్కించి ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పారదర్శకంగా నివేదికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ముంపునీటి కారణంగా నష్టపోయిన గ్రౌండ్ ఎ÷-లోర్ నివాసితులతో పాటు మొదటి అంతస్తులో ఎలాంటి నష్టం జరిగినా.. అలాంటి వాటి వివరాలను కూడా సేకరించి, నివేదికలో పొందుపరచాలని ఎన్యూమరేషన్ బృందాలకు స్పష్టమైన సూచనలు చేయడం జరిగిందన్నారు. ముంపు కారణంగా దెబ్బతిన్న వాహనాలకు, ఇతర ఆస్తులకు ఇన్సూరెన్స్ పరిహారాన్ని అందించాలన్న లక్ష్యంతో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ ఫెసిలిటేషన్ సెంటర్ సెలవురోజులైన శని,ఆదివారాల్లో కూడా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని, ఈ సెంటర్ తర్వాత కూడా యథాతథంగా సేవలందిస్తుందని, బాధితులు ఫెసిలిటేషన్ సెంటర్లో వారికి సంబంధించిన ÷-లకెయిమ్‌లను సెటిల్‌చేసుకోవాలన్నారు. దాదాపు 20 ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు వారి పరిధిలో అప్పటికప్పుడే ÷-లకెయిమ్‌లను సెటిల్ చేసి బాధితులకు సహకరించడం జరుగుతుందన్నారు. సింగ్ నగర్, వాంబే కాలనీ, భవానీపురం, పాయకాపురం, కండ్రిక, వైఎస్ఆర్ కాలనీ, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో మెప్మా, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అనుసంధానంతో అర్బన్ కంపెనీ యాప్ ద్వారా వివిధ సేవలను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. మెప్మా ఆర్‌పీలు, సిబ్బంది వారి పరిధిలోని స్వయంసహాయక సంఘాల సభ్యుల ఫోన్లలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసి అవసరమైన సేవలు పొందేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చేస్తున్నామన్నారు. ఈ రిక్వెస్ట్‌ల ఆధారంగా టెక్నీయిషన్లు స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి సేవలందిస్తున్నట్లు వివరించారు. ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, కార్పెంటర్, ఏసీ మెకానిక్, టీవీ టెక్నీషియన్ ఇలా వివిధ సేవలు అందిస్తున్నటు తెలిపారు. దాదాపు 200 మంది టెక్నీషియన్లు ఈ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. అవసరం మేరకు బయట ప్రాంతాల నుంచి కూడా టెక్నీషియన్లను రప్పించి సేవలందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ల విషయంలో ఆయా కంపెనీలు లేబర్ ఛార్జీల్లో పూర్తిగా, స్పేర్ పార్ట్స్‌లో 50 శాతం మేర రాయితీ కల్పిస్తూ సేవలందించేలా చేస్తున్నామని కలెక్టర్ సృజన వివరించారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 'ఉక్కు' ఉసురు తీస్తారా?



విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలోని బ్లాస్ట్ ఫర్నేస్-3 ను గురువారంనాడు మూసివేయడం 'ఉక్కు' ఊపిరి తీసే కుట్రగా స్పష్టమవుతోంది. గడచిన మార్చి నెలలోనే బ్లాస్ట్ ఫర్నేస్-1ను మూసివేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కోకింగ్ కోల్ కొరతగా ఉందనీ, వర్కింగ్ క్యాపిటల్ సమస్య ఉందన్న సాకుతో మరో ఫర్నేస్ మూసేయడం కుట్ర పూరితమే! కేవలం ఒక్క ఫర్నేస్ మాత్రమే ప్రస్తుతం పని చేస్తోంది. అది కూడా ఎన్ని రోజులు నడుస్తుందో చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న కోకింగ్ కోల్ నిల్వలు ఐదారు రోజులకు మాత్రమే సరిపోతాయనీ, కొత్తగా సరుకు రానట్లయితే ఆ ఫర్నేస్ కూడా మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు బెంగటిల్లుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు 1982లో ఉత్పత్తి ప్రారంభించిన తరువాత ఎన్నడూ ఇలాంటి దుస్థితి తలెత్తలేదు. ప్రతి రోజూ మూడు ఫర్నేస్‌ల నుండి 20 వేల టన్నుల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తికి 14 వేల టన్నుల కోకింగ్ కోల్ అవసరమనీ, సాధారణంగా 45 రోజులకు సరిపడా అంటే సుమారు 6.3 లక్షల టన్నులు నిల్వ చేసుకోవాలనీ అధికారులంటున్నారు. అలాంటిది ప్రస్తుతం 20 వేల టన్నుల కోకింగ్ కోల్ ఉన్నందున ఒక్కొక్కటిగా ఫర్నేస్‌లను మూసివేస్తున్నారు. మరోవైపున అదానీ యాజమాన్యంలోని గంగవరం పోర్టు కూడా స్టీల్ ప్లాంట్ ఎగుమతి దిగుమతుల్లో కిరికిరి పెట్టి మరిన్ని ఇబ్బందులకు కారణమవుతోంది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మాత్రమే చాలా పరిమితమైన పరిమాణంలో ముడి సరుకును రవాణా చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు నిలకడగా పోరాటం చేస్తున్నారు. విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతోబాటు యావత్ రాష్ట్రంలోనూ వివిధ రూపాల్లో ఆందోళనలు జరిగాయి. సరిగ్గా రెండు నెలల క్రితం విశాఖ విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్‌డి కుమారస్వామి ప్లాంటు ప్రైవేటీకరణ జరగబోదని ఒకవైపున అంటూనే ప్రధాని అనుమతి లేనిదే ఆ మాట చెప్పే పూర్తి అధికారం తనకు లేదంటూ అశ్వత్థామ హత: కుంజర: అన్న రీతిలో మాట్లాడి వెళ్లారు.

ఈ రెండు నెలల్లో ప్లాంటు పురోభివృద్ధికి చర్యలు లేవు సరికదా ఉద్యోగులు, కార్మికుల జీతాలు చెల్లింపునకు కూడా ఇబ్బందులు పెడుతున్నారు. ఉత్పత్తిని కునారిల్లజేస్తున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనకు నిరసనగా ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాపిత ధర్నాల్లో కార్మిక వర్గానికి తోడుగా రైతులు, వ్యవసాయ కార్మికులు కూడా పాల్గొన్నారు. ఇలా విశాఖతోపాటు రాష్ట్రంలోనూ ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ప్లాంటు ప్రైవేటీకరణకు పాలకులు సాహసించలేక ముడి సరుకు చాలదనీ, వర్కింగ్ క్యాపిటల్ లేదనీ సాకులు చెప్పి ఉక్కు కర్మాగారం ఉసురు తియ్యాలని చూస్తున్నారు. అలా అయితే ప్రైవేటుకు ఇవ్వడం తేలికవుతుందని కార్పొరేట్-మతతత్వ కూటమి సర్కారు ఎత్తుగడలా ఉంది.కేంద్ర ప్రభుత్వ కుట్రలను వమ్ముచేసి అశేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం రాష్ట్ర ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా! విశాఖ ఉక్కు మూడు ఫర్నేసులూ పని చేసేలా తగినంత కోకింగ్ కోల్ కేటాయింపులు సాధించాలి. దీర్ఘ కాలంగా పెండింగ్‌లోనున్న, ప్లాంటు మనుగడకు కీలకమైన సొంత ముడి ఇనుము గనులను కేటాయింపజేయాలి.

NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరేంలేదు

### ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత వెల్లడి

**న్యూఢిల్లీ :**

వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరపడబోమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. దీంతో అక్టోబర్‌లో జరగనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గిస్తారన్న నిపుణులు అంచనాలకు శక్తికాంత తాజాగా చెక్ పెట్టినట్లయ్యింది. సింగపూర్‌లో బ్రెట్టన్ వుడ్స్ కమిటీ నిర్వహించిన సదస్సులో శక్తికాంత మాట్లాడుతూ.. ద్రవ్యోల్బణాన్ని 2-6 శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లోనైనా ద్రవ్యోల్బణాన్ని నాలుగు శాతంగా ఉంచేలా ప్రణాళికలు వేసుకున్నామన్నారు. వరుసగా రెండో నెలలోనూ ద్రవ్యోల్బణం నాలుగు శాతం కంటే తక్కువగా చోటు చేసుకుందని గుర్తు చేశారు. అయినప్పటికీ కీలక వడ్డీరేట్ల తగ్గింపు అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. పాలసీ విధానకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. కరోనా కారణంగా తగ్గిపోయిన ఆర్థిక కార్యకలాపాలు క్రమంగా పుంజుకుని వృద్ధిపథంలో కొనసాగుతున్నాయన్నారు. 2021-24 మధ్య కాలంలో భారత జిడిపి సగటున 7.5 శాతంగా ఉందని.. కాగా 2024 జూన్ త్రైమాసికంలో 6.5 శాతానికి పరిమితమయ్యిందన్నారు. ఇందుకు సార్వత్రిక ఎన్నికల వల్ల ప్రభుత్వ వ్యయాలు మందగించడమే కారణమన్నారు. కరోనా కాలంలో రుణాలపై వడ్డీ రేట్లను భారీగా పెంచి.. రెపోరేటును 6.5 శాతానికి చేర్చింది. కాగా.. గడిచిన ఏడాదిన్నర పైగా కాలంలో వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తోంది. హెచ్చు వడ్డీ రేట్లతో రుణాలు భారం కావడంతో రుణగ్రహీతలు గత కొంత కాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



# గెలాక్సీ ఎస్ 24 అల్ట్రాపై రూ.20వేలు తగ్గింపు




**న్యూఢిల్లీ :**

ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ తన గెలాక్సీ ఎస్ 24 అల్ట్రా స్మార్ట్‌ఫోన్‌పై రూ.20వేల వరకు తగ్గింపు ప్రకటించింది. పరిమిత కాల వ్యవధి ఆఫర్‌లో భాగంగా రూ.1,09,999కి అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ పేర్కొంది. దీని అసలు ధర రూ.1,29,999గా పేర్కొంది. ప్రత్యేక ధరలో రూ. 8000 ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్‌తో పాటు రూ.12000 అదనపు అప్‌గ్రేడ్ బోనస్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది. వినియోగదారులు 24 నెలల పాటు నో-కాస్ట్ ఈఎంఐ ప్రయోజనం సైతం పొందవచ్చని వెల్లడించింది.

# ఆ ఆరోపణలన్నీ అవాస్తవాలే..

### సెబీ చీఫ్ మాధబి బుచ్ బుకాయింపు

**న్యూఢిల్లీ :**

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌పై వచ్చిన తీవ్ర అవినీతి అరోపణలపై ఆమె ఎట్టకేలకు స్పందించింది. తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని, అవమానకరమైనవిగా మాధబి పేర్కొన్నారు. ఈ మేరకు తన భర్తతో ధావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. సెబీ నిర్దేశించిన అన్ని నియమాలు, మార్గదర్శకాలకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు.



# సవాళ్ల సుడిగుండంలో ఆర్థికాభివృద్ధి

### భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాతావరణ మార్పులతో రూపు రేఖలు మారుతున్న వైనం

### ప్రపంచ వాణిజ్య సంస్థ హెచ్చరిక

**జెనీవా :**

ప్రపంచంలో ఆర్థికాభివృద్ధి సవాళ్ల సుడిగుండంలో చిక్కుకుందని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) పేర్కొంది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డిజిటల్ విప్లవం, వాతావరణ మార్పులు వంటివి ఆర్థికాభివృద్ధి రూపు రేఖలను మార్చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. 'ప్రపంచ వాణిజ్య నివేదిక %-% 2024' పేరుతో డబ్ల్యుటిఒ ఇటీవల ఒక నివేదిక విడుదల చేసింది. భౌగోళికంగా, రాజకీయంగా తలెత్తే ఉద్రిక్తతలు, ప్రాంతీయ ఘర్షణలు, వాణిజ్య ఆంక్షలు ఇవన్నీ కలిసి గత 30 ఏళ్ళలో ప్రపంచ ఆర్థికాభివృద్ధి పునాదిని తీవ్రంగా ప్రభావితం చేశాయని అంచనా వేసింది. ఈ పరిస్థితులు వాణిజ్య విభజనకు దారి తీసే అవకాశాలు వున్నాయని పేర్కొంది. మరోవైపు, పెరిగిన పెట్టుబడులు, ఆధునిక తయారీ నైపుణ్యాల తీవ్రత కారణంగా తయారీ రంగ అభివృద్ధికి అవకాశాలనేవి తక్కువ ఆదాయాన్నిచ్చే ఆర్థిక వ్యవస్థల్లో తగ్గిపోయాయి. వాతావరణమార్పులు మరింత తీవ్రమైన సవాళ్ళను విసురుతున్నాయి. ముఖ్యంగా ఈ తక్కువ ఆదాయ దేశాల్లో పరిస్థితి మరీ దారుణంగా వుంటోందని నివేదిక పేర్కొంది. అయితే కొత్తగా ఆవిర్భవించే ఈ ధోరణులు కొత్త అవకాశాలను కూడా తీసుకువస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఉదాహరణకు, డిజిటలైజేషన్ ద్వారా వాణిజ్య వ్యయాలను వర్ధమాన దేశాలు తగ్గించుకోగలుగు తున్నాయి. సేవా నేతృత్వ వృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి. లేదా అభివృద్ధిని సాధించేందుకు అంతర్జాతీయ హరిత పరివర్తనా క్రమంలో పునర్వినియోగ వనరుల డిమాండ్‌ను ఉపయోగించుకుంటున్నాయి.30 ఏళ్ళ క్రితం డబ్ల్యుటిఓ ఏర్పడినప్పటి నుండి ఆర్థిక వ్యవస్థల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించడంలో వాణిజ్యమనేది కీలక పాత్ర పోషిస్తుందని కూడా డబ్ల్యుటిఒ నివేదించింది. పేదరికాన్ని తగ్గించడంలో, భాగస్వామ్య సంక్షేమాన్ని సృష్టించడంలో వాణిజ్యం యొక్క పరివర్తనా పాత్రను పునరుద్ఘాటించడం ఈ నివేదిక నుండి దూరం జరిగే అంశమే అవగలదని డబ్ల్యుటిఓ డైరెక్టర్ జనరల్ ఎన్‌గోజి ఒకొంజో ఇవెలా, నివేదికకు తన ముందు మాటలో పేర్కొన్నారు.అయితే, గత 30ఏళ్ళ సార్వజనీకరణ క్రమంలో వెనుకబడిన ప్రజల కోసం, ఆర్థిక వ్యవస్థల కోసం వాణిజ్యం, డబ్ల్యుటిఓ మరింత మెరుగ్గా పనిచేయగలిగేలా చేయడానికి మనం మరింత చేయాల్సి వుందన్నది రెండో అంశమని ఆమె పేర్కొన్నారు.

# భారత్‌లోకి ఫోర్డ్ మళ్లీ ప్రవేశం




**న్యూఢిల్లీ :**

అమెరికాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఫోర్డ్ తిరిగి భారత మార్కెట్లోకి ప్రవేశించనుంది. తమిళనాడులోని చెన్నరు ప్లాంట్‌లో వాహన తయారీ చేపట్టాలని నిర్ణయించింది. ఇక్కడ తయారైన వాహనాలను విదేశాలకు ఎగుమతి చేయనున్నట్లు అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చింది. 2021లో ఫోర్డ్ సంస్థ భారత్‌లో తయారీని నిలిపివేసింది. గుజరాత్‌లోని సనంద్ ప్లాంట్‌ను టాటా మోటార్స్‌కు అమ్మేసింది. కాగా.. ఇటీవల తమిళనాడు సిఎం స్టాలిన్ అమెరికాలో పర్యటించినప్పుడు.. ఫోర్డ్ యాజమాన్యంతో చర్చలు జరిపి తిరిగి సంస్థ కార్యకలాపాలను ప్రారంభించాలని కోరగా.. ఫోర్డ్ మోటార్స్ సమ్మతించింది.

# వారివో మోటార్ నుంచి హైస్పీడ్ సిఆర్‌ఎక్స్ స్కూటర్

**న్యూఢిల్లీ :** విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ వారివో మోటర్ ఇండియా కొత్తగా హైస్పిడ్ స్కూటర్ సిఆర్‌ఎక్స్‌ను విడుదల చేసింది. వినియోగదారులు విభిన్న రోజువారీ ప్రయాణ అవసరాలను తీర్చేలా దీన్ని డిజైన్ చేసినట్లు పేర్కొంది. ఈ అధునాతన ఇ-స్కూటర్ ధరను రూ.79,999గా నిర్ణయించినట్లు తెలిపింది. గంటకు గరిష్టంగా 55 కిలోమీటర్లు ప్రయాణించగలదని వెల్లడించింది. ఫైర్‌ప్రూఫ్, బ్లాస్ట్ ప్రూఫ్ బ్యాటరీ భద్రత ఫీచర్‌తో దీన్ని అందుబాటులోకి తెచ్చామని వారివో మోటార్ డైరెక్టర్ రాజీవ్ గోయెల్ తెలిపారు.



## అనుబంధానికి అద్దం పట్టిన నల్లాల దంపతులు..





**నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ ఆదిలాబాద్ :**

మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని గణపతి మండపాల నిర్వాహికులను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్ నల్లాల దంపతులు. మార్కెట్ కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ ముఖ ద్వారం ఎదుట నల్లాల కుటుంబం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సన్మానాల కార్యక్రమంతో ప్రజల మనస్సును గెలుచుకున్నారు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ జెడ్పీ చైర్మన్ నల్లాల బాగ్యలక్ష్మీ దంపతులు. గత నాలుగు ఏళ్ళుగా మండలంలో గణపతి నవరాత్రులు పురస్కరించుకుని మండపాలను ఏర్పాటు చేసి పూజ కార్యక్రమాలు చెపట్టిన 293 మంది నిర్వహికులను ఘనంగా సన్మానించి సత్కరించటం నల్లాల కుటుంబానికి ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పై నల్లాల ఓదెలు, బాగ్య లక్ష్మీ దంపతులు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలను వారు సన్మానించడం గొప్ప విషయం కాదని ఈ ప్రాంత ప్రజలే గొప్ప మనుషులని వారిని సన్మానించే అవకాశం రావడం అదృష్టంగా భవిస్తునం అన్నారు. నాయకులు అనే వారు అనేక మాటలు మాట్లాడుతుంటారని తను మాత్రం నాయకుడని కాదని తను ఎల్లప్పుడూ ప్రజల మనిషినని స్పష్టం చేశారు. భగవంతుడి ఆశీస్సులు ప్రజల ఆదరణతో తను తన జీవిత భాగస్వామి ఇరువురు ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని గుర్తుచేసుకున్నారు. అధికారం అవకాశంతో ఎంత ఎత్తుకు ఎదిగిన నల్లాల కుటుంబం నెల్ల మీదనే ఉంటుందని అది కూడా ప్రజల కాళ్ళ వద్దనే ఉంటుందని నాయకుల మాదిరిగా ప్రజల నెత్తి మీద ఉండదని బలంగా చెప్పారు. ఈ కార్యక్రమానికి రావాల్సిన ఎమ్మెల్యే, ఎంపీ అనివార్య కారణాల రీత్యా రాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ నాయకుడు సారంగపని, ప్రధాన అర్చకులు అనంతచార్యులు, హిందూ సమితి బందురు సూరిబాబు, దీక్షితులు, మేడిపల్లి సంపత్, కొంగల తిరుపతి రెడ్డి, గుడ్ల రమేష్, లాయర్ చిరంజీవి, పాషా, తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండిపడుతున్నా చీకటి సూర్యులు..



**నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్, ఆదిలాబాద్ :**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని కేకే5 గని కార్మికులు శనివారం ఉదయం సింగరేణి యాజమాన్యం తీరు పై తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. వరద బాధితుల సహాయార్థం సింగరేణి ఉద్యోగుల జీతాల నుండి ఒక రోజు బేసిక్ ను కోత పెట్టడం హేయమైన వైఖరికి సింగరేణి యాజమాన్యం పలుపడిందని అన్నారు. ఈ సందర్భంగా %ఎ%5 గని కార్మికులు మాట్లాడుతూ ప్రకృతికి విరుద్ధంగా ప్రాణాలకి తెగించి భూగర్భంలో విధులు నిర్వహిస్తు దేశానికి వెలుగులు పనుచుతున్నట్లు తెలిపారు. విలాసవంతమైన సదుపాయాలను అనుభవిస్తున్న సింగరేణి అధికారులు, కోల్ బెల్ట్ పాలకుల నిర్ణయాలకు తలొగ్గి కార్మికుల ప్రమేయం లేకుండా జీతంలో కోత విధించడం క్రైమ్ నేరంగా సభ్య సమాజం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. కార్మికుల ఆర్థిక పరిస్థితి స్థితిగతులు ఒకే విధంగా లేవని కుటుంబ పోషణ, పిల్లల చదువులు, వెళ్ళల్లో, ఆదాయపు పన్ను, ఇతర కటింగ్ లు పోను కుటుంబాలు గడవడమే కష్టతరంగా మారిందని అన్నారు. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే సంస్థ నినాదనికి సింగరేణి యాజమాన్యం కట్టుబడి లేదని అన్నారు. ఖరీదైన వాహనాలు, అద్దాల మేడలో వుండే రాష్ట్ర ప్రజాప్రతినిధులు సహాయం చేయవచ్చని అందుకు వారు సిద్ధంగా ఉంటే అప్పుడు కార్మికులు ఆలోచన చేస్తారని స్పష్టం చేశారు. వరద బాధితుల పై తమకు కూడా సానుభూతి ఉందని అన్ని గనుల పై సింగరేణి సహాయ నిధి పేరిట బాక్స్ లు ఏర్పాటు చేస్తి తమ వంతు సహాయం చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేసారు. అనంతరం గని మేనేజర్ ప్రవీణ్ కు సంతకాలతో కూడిన పత్రాన్ని కార్మికులు అందజేశారు.

## రెండు లక్షల టన్నుల లక్ష్యం- ఎండి ఎన్.బలరామ్..బాధ్యత మనదే - చైర్మన్ ఎన్.బలరామ్..

నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ ఆదిలాబాద్ : విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయాలని, రోజుకు రెండు లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు సాగాలని సింగరేణి చైర్మన్ ఎండి ఎన్.బలరామ్ అన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శనివారం నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో అన్ని ఏరియా అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. ఉపరితల గనుల్లో నిలిచిన నీటిని తక్షణమే తొలగించాలని అవసరమైతే అదనపు పంపులు వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఎటువంటి బొగ్గు కొరత లేకుండా బొగ్గు సరఫరా చేయాలని అందుకోసం రోజుకు కనీసం రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఏరియాల వారిగా ఉత్పత్తిని సమీక్షించారు. భారీ వర్షాల కారణంగా ఉపరితల గనుల్లో నిలిచిపోయిన నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రోజుకి కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో సింగరేణి సంస్థ తన వంతుగా తగినంత బొగ్గును అందించాల్సిన బాధ్యత సంస్థ కలిగి ఉందని



గుర్తుచేశారు. ఉద్యోగులు, అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అంకితభావంతో పనిచేయాలని, రక్షణతో కూడిన ఉత్పత్తులు సాధించాలని పిలుపునిచ్చారు. వర్షాల వల్ల గత మూడు నెలల్లో కోల్పోయిన ఉత్పత్తి నష్టాలను భర్తీ చేసుకునేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అలాగే కొత్తగూడెంలోని వి.కె.ఓ.సి.కి తొలి దశ అటవీ అనుమతులు లభించినందున రానున్న రెండు నెలల్లో ఉత్పత్తి ప్రారంభానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఏరియాల్లో జనరల్ మేనేజర్లు సూచించిన వాటిపై ఆయన అప్పటికప్పుడు డైరెక్టర్లతో చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం.), జి.వెంకటేశ్వర్ రెడ్డి (పిపి అండ్ పా), జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ శ్రీ ఎస్.డి.ఎం.సుభాని, జీ.ఎం. (సి.పి.పి.) జక్కం రమేష్, వివిధ ఏరియాల జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం జీవో జారీ చేయాలి

## - టీయుడబ్ల్యూజే (ఐ జేయు) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ

**హైదరాబాద్ నీలగిరి వార్త**



రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నా మని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22 వేల మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తే అందులో అనేకమంది పైరవీ కారులకే కార్డులు ముట్ట చెప్పారని విమర్శించారు. జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి హెల్త్ కార్డులు జారీ చేయాలని, నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో టియు డబ్ల్యూజే (ఐజేయు) సంఘానికి బలోపేతం చేసేందుకు కొల్లాపూర్ నియోజక వర్గ జర్నలిస్టులు ఐజేయులో చేరడం శుభ పరిణామం అన్నారు. కొల్లాపూర్ జర్నలిస్టులకు చౌటబెట్లలో ఇచ్చినటువంటి ఇండ్ల స్థలాల విషయంలో అర్హులందరికీ న్యాయం జరిగే విధంగా టి యు డబ్ల్యూజే ఐ జేయు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టులు అంటే కేవలం బిపిఎల్ ఇండ్ల స్థలాలు పథకాలు ఇవ్వడం కాకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రాధాన్యత కల్పించే విధంగా ప్రత్యేక జీవో జారీ చేయాలని ఆయన కోరారు.రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక సంఘం తమదని ఆయన అన్నారు. ఇప్పటికే అనేకమంది జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఐజె యు లో చేరిన 20 మంది జర్నలిస్టులను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కన్నయ్య జిల్లా నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధికారం టిడిపిదే..పెత్తనం వైసీపీ...





**ఎర్రగొండపాలెంలో యధేచ్ఛగా రోడ్డు ఆక్రమణ...**

**గత ప్రభుత్వ అధికార పార్టీ అండతో...**

**ప్రస్తుత ప్రభుత్వంలోనూ అదే తీరు...**

**రోడ్డును ఆక్రమించి బహుళ అంతుస్తుల నిర్మాణం...**

**అటువైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం...**

**ప్రజాప్రతినిధి కావడంతో అధికారుల వెన్నులో వణుకు...**

**నిత్యం ట్రాఫిక్ తో వాహనదారుల అష్టకష్టాలు...**

**ప్రజాసేవ పేరుతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ...**

**ఓ వైసీపీ ప్రజాప్రతినిధి బరితెగింపు...**

**ఎర్రగొండపాలెం : నీలగిరి వార్త**

ప్రజాసేవ పేరుతో అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ..ప్రజలకు సేవలందించాల్సిన ఓ ప్రజా ప్రతినిధి తన స్వలాభం కోసం..ఏకంగా సుమారు 30 అడుగుల పైన ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించి కోట్ల రూపాలయతో బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపట్టి ప్రతి నెల లక్షలలో ఆదాయాన్ని గడిస్తున్నారు.ఇది ఎక్కడో మారు మూల గ్రామంలోనో..పల్లెలోనో కాదు..పట్టణంలోనే.. అత్యంత రద్దీ గల ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గల త్రిపురాంతకం రోడ్డులో..తన తండ్రి ఆనాటి కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రోడ్డును ఆక్రమించి మొదలు పెట్టిన బహుళ అంతస్తుల నిర్మాణం చేపడితే,ఈ వైసిపి ప్రజా ప్రతినిధికీ స్థానిక శాసనసభ్యులు అండదండలు పుష్కలంగా ఉండడంతో ఇటు అధికారులు,పోలీసులు ,ఇతర అధికారులు ఆ ప్రజా ప్రతినిధి అడుగులకు మడుగు లొత్తుతున్నా.. నలిగిపోతోంది మాత్రం సామాన్య ప్రజలు..నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఏకంగా ముప్పది ఫీట్ల మేరకు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తుండడం హాస్యాస్పదంగా మారింది. ఎవరైనా పేదలు రోడ్డు పక్కన బతుకు దెరువు కోసం ఓ తోపుడు బండో..లేదా ఓ టీకొట్టో పెట్టుకున్నా.. ఆగమేగాల మీద వెళ్లి వాటిని తొలగించే గ్రామపంచాయతీ అధికారులు,పోలీసుల జాడ కనిపించకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. 40ఏళ్ళు తరబడి రోడ్డును ఆక్రమించి ప్రజలకు,ప్రజా రవాణ వ్యవస్థకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నా సదురు నిర్మాణదారుడి పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు, ఆక్రమణల పై కేసులు ఎందుకు నమోదు చేయడంలేదు అనే ప్రశ్న ప్రజల్లో తలెత్తుతోంది. ఇంతకాలంగా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న సదురు బహుళ అంతస్తుల యజమాని పై ఎందుకు జరిమానా విధించి రోడ్డును పునరుద్దరించడంలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వెంటనే గ్రామపంచాయతీ అధికారులు,పోలీసులు రోడ్డు ఆక్రమణలను తొలగించాలని లేని పక్షంలో ప్రజా సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సామాజిక వేత్తలు,స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ఉద్యోగులకు అధికారులకు పోలీస్ బాస్ అభినందనలు..

## రీల్ హీరో ఇంప్రెషన్ తో రియల్ హీరో అవతారం...

**నీలగిరి వార్త ప్రతినిధి అనిల్ భగత్ ఆదిలాబాద్ :**



రామగుండం కమిషనరేట్ ఫరిధిలో శనివారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటన ప్రశాంతంగా ముగిసిన నేపథ్యంలో హోం గార్డ్ నుండి ఉన్నత స్థాయి అధికారులకు రామగుండం సిపి శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సినీ నటులను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఐపీఎస్ అయిన అధికారి సిపి శ్రీనివాస్. గ్రామాల్లో గుడంబ సారాయి నుండి గుండెల్లో గుబులు పుట్టించే మాఫియా వరకు తను పట్టుకొని పని చేయని సమస్య లేదు చేధించని కేసులు లేవు. ఆదివాసీల పై అధ్యయనం మొదలు కాశ్మీర్ సరిహద్దుల నుండి కన్యాకుమారి సముద్రపు దొంగల బీభత్సం వరకు అధ్యయనం చేసిన అధికారి. ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు, ప్రజలు ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వహిస్తే దేశ సేవ చేసిన వారు అవుతారు అనడంలో సందేహం సంకోచం అక్కర్లేదు అని చెపుతూ టాస్క్ ఫోర్స్ కె టాస్క్ గా నిలిచారు సిపి. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ పరిధి ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల పరిధిలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రివర్యులు దుద్దిల్లా శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు పర్యటించారు. పర్యటన సందర్భంగా భద్రత పరమైన ఏర్పాట్ల, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలు, వివిధ ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల జరిగాయి. అవసరమైన చర్యలు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు నిర్వహించారు. మూడు రోజులుగా కంటిమీద కునుకు లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి, అధికారులకు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బీడీ టీం సిబ్బందికి కాన్వాయ్ సిబ్బందికి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 15-09-2024





# శ్వేత ఐలమ్మను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 14.**
తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా సాకలి ఐలమ్మ వారసులైన శ్వేత ఐలమ్మ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయం అని రజక విద్యాసేవ సంక్షేమ సంగం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వము కోటి మహిళా యూనివర్సిటీ కి తెలంగాణ తల్లి వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని,తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు,దేవ లూటీ. శంకర్ తెలిపారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థానంలో శ్వేత ఐలమ్మ ఉండాలని కోరారు. శ్వేత ఐలమ్మ 39 వ వర్ధంతిని పురస్కరించుకొని, శ్వేత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి క్విజ్ పోటీలు





**పెద్ద దోర్నాల నీలగిరి వార్తసెప్టెంబర్ 14.**
ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలంలోని భ్రమరాంబ మల్లి కార్జున, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి ఆయన సందర్భాన్ని పురస్కరించుకొని డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నదని ఈ అవకాశాన్ని విద్యా ర్థులు ఉపయోగించుకొని విజయం సాధించాలని భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బట్టు. రమణా రెడ్డి, విద్యార్థులకు తెలిపారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫరేషన్ కర్నూలు ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీల కార్యక్రమానికి సంబంచిన ప్రత్యేక అవగాహన జరిగింది.ఈ కార్యక్రమంనిర్వాహకులుసిహెచ్. ఏ హస్కేల్ మాట్లాడుతూ మొత్తం 23 అంశములపై ఆన్లైన్ ద్వారా క్విజ్ కార్యక్రమంజరుగుతుందన్నారు. ఈనెల 17వ తేదీ న సాయంత్రంలోగా ఇద్దరితో కూడి జట్టుగా సిద్ధ మై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని 19 తేదీ నుండి21 తేదీల మధ్య ఉదయం 9 గంటల నుండిరాత్రి 9: గంటల లోపు ఎప్పుడైనా,ఏ రోజైనా జట్టు ఆన్లైన్ ద్వారావారికి ఇవ్వబడిన యూజర్ ఐడి పాస్వర్డ్ లాగిన్ అయి రాష్ట్ర,జోనల్ లేదానేషనల్ స్థాయిలలో ఏదైనా ఒక ఆప్షన్ ఎంచుకొని ఇవ్వబడిన 36 ప్రశ్నకు జవా బులు15 నిమిషములలో పూర్తి చేయాలని నిర్వాహకులు ఎ హె జేలు అన్నారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు2 లక్షలు 1.5లక్షలు,1 లక్ష లు జోనల్ లేక జాతీయ స్థాయిలలో గెలుపు ను కై కోసం చేసుకున్న వారికి లక్షలలో నగదు బహుమతులు పంపిణీ చేస్తానన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకొని విజయం సాధించాలని బట్టు.రమణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బట్టు.రిత్విక్ రెడ్డి. అధ్యా పకులు బెంజిమెన్,మహబూబ్ బాషా,మల్లికార్జున,వెంకట రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సావిత్రి,అధ్యాపకులు శ్రీనివాస్,విజయ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ గోవిందమ్మను పరామర్శించిన జై భీమ్ ఎమ్మార్పీఎస్



**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (14 సెప్టెంబర్)**
మంత్రాలయం మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన మాదిగ గోవిందమ్మను విచక్షణ రహితంగా బీసీ కులాలు కొట్టడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలను జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరు మండల అధ్యక్షులు మంచోది ఆదాము మాదిగ,మండల ఇన్చార్జి రవికుమార్ మాదిగలు పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ గోవిందమ్మను సమాజం తలదించుకునే విధంగా స్తంభానికి కట్టేసి వికలాంగుడుతో తాళి కట్టించ డానికి ప్రయత్నించడం ఈ దేశానికి ఒక చెంపపెట్టు లాంటిది.కల్లుకుంట గ్రామాన్ని కలెక్టరు ఎస్పీ సబ్ కలెక్టర్ ఎమ్మార్వోలు సందర్శించి కుల వివక్షత అంటరానితనం జరగకుండా ముందుగానే గస్తీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూరూ మండల ఉపాధ్యక్షులు మంచోది బుజ్జప్ప,జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల నాయకులు పృధ్విరాజ్, కళ్యాణం, పాగుంటి, ఆదాము , చిన్న రెడ్డి పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం



**నీలగిరి వార్త (14 సెప్టెంబర్)**
ఎల్లారెడ్డి మండలం మల్లాయి పల్లి గ్రామానికి చెందిన భూమా అనూషవ్వ గారికి ఒక కూతురు,కొడుకు సంతానం. ఈనెల 13వ తారీకు నాడు అనూషవ్వ మరియు ఆమె బంధువులు కలిసి తన కూతురైన భూమా మహేశ్వరి కి పెళ్లి సంబంధాలు చూద్దామని ఉదయం పూట ఇంటి నుంచి వెళ్ళినారు ఆ సమయంలో అనూషవ్వ కూతురు మహేశ్వరి ఒక్కతే ఇంట్లో ఉన్నది ఆ తరువాత అనుషవ్వ మరియు ఆమె బంధువులు మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో తన యొక్క కూతురు మహేశ్వరి కనిపించలేదు వెంటనే ఆమె కోసం చుట్టుపక్కల తెలిసిన వారి వద్ద వెతక మహేశ్వరి ఆచూకీ దొరకకపోవడంతో పిఎస్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# హిందూ రుద్ర స్మశానవాటికలో కంపచెట్లు తొలగింపు





**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (14 సెప్టెంబర్)**
ఎమ్మిగనూరు పట్టణం హిందూ రుద్ర స్మశాన వాటిక భూమి పరిరక్షణే ప్రధానద్వేయంగా 22 కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పడిన స్మశాన పరిరక్షణ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో స్మశాన వాటిక స్థలంలో ముళ్లపొదలను తొలగించి డ్రైనేజీ కాలు వలను సరి చేయడం జరిగింది.పనులు జరుగుతుండగా స్మశాన స్థలానికి ప్రక్కనే ఉన్న కొందరు వ్యక్తులు స్మశాన స్థల హద్దులు మా సర్వే నెంబర్ లోపలికి వచ్చినాయి అంటూ.. జరుగుతున్న పనులకు ఆటంకం కలిగించడం జరిగింది. పరిరక్షణ కమిటీ నాయకులు వారితో మాట్లాడుతూ.. మేము ఒకసారి రెవెన్యూ మరోసారి మున్సిపల్ సర్వేయర్లచే రెండు దఫాలుగా ఈ భూమిని సర్వే చేయించి సరిహద్దులను గుర్తించడం జరిగింది. కావున మా హద్దులు క్లియర్ గా ఉన్నాయి. మీరు మీ భూమిని ఎప్పుడు సర్వే చేయించినా వచ్చి మీకు ఎక్కడైనా మా హద్దుల్లో ఇంచు భూమి అయిన సరే మీకు వచ్చినా... దానిని మేము వదిలివేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్తున్నా.. వినకుండా పోలీస్ స్టేషన్ కి వెళ్లి వారు మాపై ఫిర్యాదు చేశారు.. పోలీసు వారు వచ్చి మమ్మల్ని స్టేషన్కు రమ్మనగా పోలీస్ స్టేషన్‌కి వెళ్ళడం జరిగింది. పరిరక్షణ కమిటీ నాయకులుగా మేము స్టేషన్కు వెళ్లగా సిఐ.ఇరుపక్షాల వారిని పిలిచి ఇరువురి డాక్యుమెంట్లను పరిశీలించి మమ్మల్ని విచారించడం జరిగింది. తదుపరి హిందూ స్మశాన వాటిక భూమి ఇప్పటికే రెండుసార్లు కొలిచి ఉన్నారు కనుక మీరు కొన్ని రోజులు సమయం తీసుకొని సాధ్యమైనంత తొందరగా తమ భూమిని అధికారులు మరియు పరిరక్షణ కమిటీ వారి సమక్షంలో సర్వే చేయించుకోని శాశ్వతమైన సరిహద్దులను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఫిర్యాదుదారులకు సిఐ సూచించడం జరిగింది. అనంతరం సిఐ స్మశాన పరిరక్షణ కమిటీ నాయకులతో మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులు సర్వే చేయించుకునే వరకు మీరు వారి సరిహద్దుల వరకు వెళ్లకుండా సంయమనం పాటించాలని సూచించగా. అందుకు పరిరక్షణ కమిటీ నాయకులు కూడా అంగీకారం తెలిపారు.

# కుంగిన రోడ్డు..... తూతూ మంత్రగా పనులు

- రూ, 25 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి
- ఏడాదికి కుంగిన వైనం...
- అధికారుల, కాంట్రాక్టర్ల అవినీతిని బయటపెట్టిన వైనం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
1930లో నిజాంసాగర్ వద్ద నిజాం ప్రభుత్వం నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు చెక్కుచెదరకుండా ఉంటే, ఏడాది క్రితం 25 కోట్ల రూపాయలు వెచ్చించి మంజీరా నదిపై నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి వద్ద రోడ్డు కుంగిపోయి అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అవినీతిని బయటపెడుతుంది. నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద మంజీరా నదిపై నిర్మించిన పురాతన బ్రిడ్జి, శిధిలావస్థకు చేరుకోవడంతో, గత ప్రభుత్వంలో మంజీరా నదిపై నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం 25 కోట్ల రూపాయలు వెచ్చించింది. ఈ నిధులతో నిర్మించిన ఈ బ్రిడ్జిని మార్చి 2023లో అప్పటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతులు మీదుగా ప్రారంభానికి నోచుకుంది. ప్రారంభానికి నోచుకున్న ఈ లెవెల్ బ్రిడ్జి 6 నెలలకే ఇరువైపులా కుంగుతూ వస్తుంది. రోడ్ల భవనాల శాఖ అధికారులు నామమాత్రంగా పనులు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారు. వీరి నిర్లక్ష్యం వల్ల నెల రోజుల క్రితం బ్రిడ్జి సమీపంలో రోడ్డు కుంగిపోయింది. దీనిని అధికారులు కుంగిన ప్రాంతం వరకు మట్టిని తొలగించి మళ్లీ మరో వేసి, దానిపై కంకర పోసి వదిలివేశారు. కంకర వేసే తర్వాత దానిపై తారు రోడ్డు వేయాల్సి ఉండగా నెల రోజులుగా దీని గురించి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల మళ్లీ రోడ్డు కుంగి పోయే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుంచి బొంబాయి వరకు కలిపే ఈ ప్రధాన రహదారి పరిస్థితి ఇలా ఉంటే సంబంధిత శాఖ అధికారులు ఆ వైపు దృష్టి పెట్టకపోవడం వలన రాత్రి వేళలో కంకర రోడ్డుపై ప్రయాణించడం ప్రయాణికులకు నరకాన్ని చూపుతుంది. రోడ్ల భవనాల శాఖ అధికారులు దీని గురించి శ్రద్ధ చూపకపోవడం, స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు సైతం ఈ బ్రిడ్జిపై దృష్టి పెట్టకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ అధికారులు మేల్కొని కుంగిపోయిన రోడ్డు వద్ద నాణ్యతంగా తారు రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
హైదరాబాద్ లో ప్రధాన కార్యాలయం లో శనివారంహప్రభుత్వ వ్యవసాయహోసలహాదారులు గా పదవి భాద్యతలు స్వీకరించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి . వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో బాన్సుడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన చాంబర్లో వేద పండితులు మంత్రోచ్చరణ చేసి ఆశీర్వాదం అందజేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి తన చాంబర్ లో కుర్చీలో కూర్చుని పెట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యవసాయ సలదారులుగా పదవి బాధ్యతలు చేపట్టిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి బాన్సువాడ నియోజకవర్గం నాయకులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పోచారం కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన సతీమణి పుష్పను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో పరిశ్రమ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పాల్వంచ**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ నందు శనివారం నాడు హిందీ భాషా దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పి. పద్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హిందీ జాతీయ భాష అని అలాంటి భాషను నేర్చుకోవడం వల్ల జాతీయస్థాయిలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు మెండుగా లభిస్తాయని పేర్కొన్నారు. అనంతరం హిందీ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి.అరుణ కుమారి మాట్లాడుతూ భారత స్వాతంత్ర సంగ్రామంలో హిందీ భాష పోషించిన పాత్ర వెలకట్టలేనిదని మరియు జాతీయ సమైక్యతకు హిందీ భాష చేసిన కృషి గూర్చి వివరించినారు. విద్యార్థులు హిందీ భాష గొప్పతనాన్ని గురించి ప్రదర్శించిన ప్లకార్డులు ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించినవి. అనంతరం విద్యార్థిని విద్యార్థులు హిందీ అధ్యాపకురాలిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జే.మాధవి, డాక్టర్ ఏ. వెంకటేశ్వర్లు, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ స్వరూపారాణి, రమేష్, రాంబాబు, శ్రీనివాస్, సౌమ్య, షహనాజ్ ఇతర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ అభియాన్ వారోత్సవాలు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
బోయినీపల్లి మండలంలోని నర్సింగపూర్ అంగన్వాడీకేంద్రాల లో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు నిర్వహించారు పోషక వార్షికోత్సవాల భాగంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు రక్తహీనత గురించి వివరించడం జరిగినది పండ్లు పాలు పోషణ పదార్థాలు తాజా కురగాయాలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలు కేవలం పోషకాహారం మాత్రమే ఇచ్చే కేంద్రాలు కాదని తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరు తప్పని సరిగా మూడు నుండి ఆరుసంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపాలని తల్లులను ప్రోత్సహించడం జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు విజయ శంకరమ్మ పిల్లతల్లులు గర్భిణీ స్త్రీలు ఆయా మంజుల పిల్లలు పాల్గొన్నారు.



**నీలగిరి వార్త (14 సెప్టెంబర్)**
నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్‌లో బాలల గణేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు మన ఎమ్మెల్యే మదన్మోహన్ గారికి మినిస్టర్ పదవి రావాలని దేవునికి పూజలు చేశారు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ గారు మరియు విలేజ్ కమిటీ సభ్యులు కుమ్మరి విట్టల్ మన్నె మల్లేశం మన్నెయాదగిరి యూత్ అధ్యక్షులు పల్లె రాజు భీమయ్య జక్కుల శేఖర్ కురుమ దుర్గయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత

### మాజీ మంత్రి వర్యులు కాంగ్రెస్ నేత డాక్టర్ చంద్రశేఖర్



**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ చైర్మన్ హైదరాబాద్ కార్యాలయంలో కలిసి ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు సమన్యాయం చేయాలని విజ్ఞప్తి చెస్తు పలు అంశాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ అంశంపై సబ్ కమిటీ చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో దేవని సతీష్ మాదిగ, గజ్జెల కాంతం, పిడమర్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
జహీరాబాద్ మండల పరిధిలోని శేఖపుర్ గ్రామంలో గత కోంత కాలంగా వర్షంతో గుంతలమైన రోడ్లతో వాహనాలు రాకపోకలకు, నడవడానికి కుడా రాకుండా ఇబ్బంది గా ఉందని గ్రామస్తులు మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి ఏ.చంద్రశేఖర్ ద్రుష్టి కి తీసుకువచ్చారు. వెంటనే ఏ.చంద్రశేఖర్ స్పందించ్చి కాంగ్రెస్ నాయకులతో కలిసి శేఖపుర్ గ్రామంలో రోడ్లను పరిశీలించారు. రోడ్డును బాగుచెయలని జె.జె కాంట్రాక్టు జావీద్ని కోరడంతో వారు వెంటనే గంటలు వ్యవధిలోనే పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు సమస్య తీరడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తు మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి ఏ.చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## వరదలకు కూలీన బ్రిడ్జిని పరిశీలించిన మంత్రి పొంగులేటి



**తిరుమలాయపాలెం/ సెప్టెంబర్ 14/ నీలగిరి వార్త:**
తిరుమలాయపాలెం మండలంలోని రావి చెట్టు తండా లో ఇటీవల వచ్చిన భారీ వరదల తాకిడికి కొట్టుకుపోయిన బీటీ రోడ్, కూలి పోయిన బ్రిడ్జినీ, నష్టపోయిన పంట పొలాలు పరిసర ప్రాంతాలను రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించి.. వెంటనే విద్యుత్ లైన్ స్తంభాలు పునరుద్ధరించాలని రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పొంగులేటి వెంట రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, బోడా మంగీలాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జనం



**నీలగిరి వార్త:మెదక్ ప్రతినిధి: సెప్టెంబర్ 14:**
మెదక్ పట్టణంలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా మెదక్ మున్సిపాలిటీ లోని 1వ వార్డ్ (ఔరాంగబాద్) లో శనివారం నాడు యాదగిరి, నర్సమ్మ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం అంగరంగా వైభవంగా నిర్వహించారు.ఈ నిమజ్జనంలో లడ్డు వేలం పాటలో సంగెపు నర్సింలు, శాలువా మనిమాల ను తిరుపతి కిష్టయ్య దక్కించుకున్నారు.ఈ సందర్బంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రతి ఏడాది వార్డులో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.మా వార్డులో మాణిక్య ప్రభు ఆలయంలోని భజన మండలి ఆధ్వర్యంలో వినాయకునికి కుంకుమార్చన,ప్రత్యేక పూజలు ప్రతి ఏడాది నిర్వహిస్తామని వెల్లడించారు. ఈఉత్సవంలో వార్డ్ లోని యువత,వార్డుపెద్దలు పాల్గొని భజనలతో,నృత్యాలతో భక్తి శ్రద్ధలతో వినాయకుని శోభాయాత్ర కొనసాగింది. అనంతరం మాణిక్య ప్రభు తో పాటు పరిసర ప్రాంతాల భజన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన మండలి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, గ్రామ పెద్దలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పిచేర్యాగడి తాండలో పర్యటించిన పసాద్ రెడ్డి





**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని పిచేర్యాగడి పాత తాండను శనివారం సజ్జాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత కె.ప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి లతో కలసి తాండలో అన్ని గల్లీలు తిరిగి పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత కె.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో వున్నా రెండు కొత్త, పాత తండాలలో వున్నా అన్ని గల్లీలో సైడ్ డ్రైన్ పనులు త్వరలో తన సొంత నిధులతో పూర్తి చేస్తానని హామీనిచ్చారు. అలాగే మిగిలిన సైడ్ డ్రైన్ లు మొత్తం పూర్తి చేసి తాండ ప్రజలు రోగుల భారిన పడకుండా తండాలో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని తాండ వాసులకు తెలిపారు. ఈ సందర్భంగా తాండ వాసులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండ కాంగ్రెస్ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## 22న చలో రామాయంపేటలో ముదిరాజుల సమావేశం





**నీలగిరి వార్త:మెదక్ ప్రతినిధి: సెప్టెంబర్ 14:**
మెదక్ పట్టణంలోని ఐబి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు ఈ జిల్లా అధ్యక్షులు పుట్టి రాజు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన చలో రామయంపేట లోని మెహర్ సాయి ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు మెదక్ జిల్లా హాలో ముదిరాజ్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మెదక్ జిల్లా ముఖ్య సమావేశానికి ముదిరాజ్ నాయకులు కులస్తులు తరలి రావాలని పిలుపునిచ్చిన మెదక్ జిల్లా ముదిరాజ్ అధ్యక్షుడు పుట్టిరాజు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన రామాయంపేట పట్టణ కేంద్రంలోని వేదిక మెహర్ సాయి ఫంక్షన్ హాల్ సమావేశం ఉంటుందని ప్రకటించారు. ప్రతి గ్రామం నుండి పట్టణ కేంద్రాల నుండి ముదిరాజ్ కులస్తులు భారీగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.శనివారం రోజున మెదక్ పట్టణ ములోని ఐబీ అతిథి గృహంలో మెదక్ పట్టణ కులస్తులతో కల్సి ఆయన కరపత్రాలను విడుదల చేశారు. జాతిని చైతన్యం చేద్దామని మన బతుకులను మార్చుకుందా మంటూ భరోసా ఇచ్చారు.ఈ స్థానిక ఐబీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ డీ నుండి బీసీ ఏ లకు మర్చిలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారని ముదిరాజ్ నాయకులు మన ముదిరాజ్ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ సుప్రీంకోర్టులో 20 సంవత్సరాల క్రితం బిసి (డి )నుండి బీసీల-ఏ గ్రూప్ లో మార్చాలని పిటిషన్ దాఖలు చేశారని ఈ తీర్పు అతి త్వరలోనే వచ్చే అవకాశం వుందని అని తెలిపారు. ముదిరాజ్ కులస్తులకు కుల వృత్తి లేదని చెరువులలో చేపలు పట్టడం పండ్లు అమ్ముకోవడం కట్టెలు కొట్టడం ఇదే జీవనోపాలని అని ఆయన చెప్పారు.గత ప్రభుత్వాలు బుద్ధి రోజులకు ఉపాధి కల్పన కల్పిస్తామని పలుమాలు హామీలు ఇచ్చారని అవి ఇంతవరకు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చలో రామయంపేట ఈనెల 22 తారీఖు నాడు సమావేశంలో మన హక్కులు సాధనకు వచ్చే స్థానిక ఎన్నికల్లో రాజకీయంగా పునాది వేద్దామని రాజ్యాధికారం హక్కులపై పోరాడదాం అని అంశాలపై సమావేశం ఉంటుందని తెలియజేశారు.చెప్పారు.ఈ సమావేశానికి మేధావులు, డాక్టర్లు ప్రజాప్రతినిధులు మహిళాలు యవత కార్యవర్గ సభ్యులకు సమావేశానికి తరలిరావాలని పిలుపునిచ్చా రు. డిమాండ్లను సాధించుకునే హక్కు మన బాధ్యత అన్నారు.ఈ మీడియాసమావేశంలోబండ నరేందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గోవింద్ రాజ్ ఉప అధ్యక్షుడు తల్లారి సంతోష్, అది సురేందర్,కృష్ణఅదిసురేందర్‌సీతారాంపలువురు పాల్గొన్నారు.

## వరద ముంపు జర్నలిస్టులకు ఐఎంఏ చేయూత

### నిత్యావసర సరుకులు పంపిణీ
### కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం మాకెంతో తృప్తి
### ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంభంపాటి నారాయణరావు, జగదీష్ బాబు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, సెప్టెంబర్ 14:**
మున్నేరు వరద ముంపులో కట్టుబట్టలతో మిగిలిన వరద ముంపు జర్నలిస్టు బాధితులను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా కమిటీ నిత్యావసర వస్తువులను అందజేసి ఆదుకున్నది. మున్నేరు వరద ఉధృతకి ప్రజలు నిరాశ్రయులై ఇబ్బందులు పడుతున్నప్పుడు జర్నలిస్టులు వారి కష్టాలను ప్రభుత్వానికి ప్రపంచానికి తెలియజేసి ఆదుకునే విధంగా కృషి చేస్తున్న కొందరు జర్నలిస్టుల కుటుంబాలు అదే మున్నేరు వరద ప్రభావానికి నిరాశ్రయులైనారు. అలాంటి జర్నలిస్టుల కష్టసుఖాల్లో ఐఎంఏ పాలు పంచుకోవడం అభినందనీయం. వరద ముంపుకు గురైన జర్నలిస్టుల హృదయ విదారక సంఘటనను సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్య మాజీ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు దృష్టికి తీసుకు వెళ్లారు. ఇదే విషయాన్ని ఐఎంఏ కమిటీకి తీసుకువెళ్లగా కమిటీ వారు జర్నలిస్టుల హృదయ విదారక సంఘటనకు స్పందించి వారిని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె జగదీష్ బాబులు స్పందించి నిత్యవసర వస్తువులను అందజేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక ఐఎంఏ హాల్లో 32 మంది వరద ముంపుకు గురైన జర్నలిస్టులకు నిత్యావసర కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కే జగదీష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టులను తమకు తోచిన విధంగా ఆదుకోవడం మా కమిటీకి ఎంతో సంతృప్తికరంగా ఉందని అన్నారు. జర్నలిస్టులతో పాటు వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. వరదల సమయంలో ఖమ్మంలో నిలిచిపోయిన రైళ్ల రాకపోకల వల్ల ప్రయాణికుల ఇబ్బందులను గమనించి వారికి ఆహార పొట్లాలను అందజేసి ఆదుకున్నామన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు వరద ముంపు బాధితులను ఏదో ఒక రకంగా ఆదుకుంటున్నామన్నారు. నగర పరిధిలోని మున్నేరు పరివాహక ప్రాంతంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశామన్నారు. ఐఎంఏ మాజీ అధ్యక్షులు భాగం కిషన్ రావు సీనియర్ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ రవ్వా సుధీర్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సేవలు అందిస్తున్న జర్నలిస్టులు వరద ముంపులో గురికావడం తమకు ఆందోళన కలిగించిందన్నారు. తమ వంతుగా జర్నలిస్టులతో పాటు వరద బాధితులను ఆదుకోవడం తమ కమిటీకి తృప్తికరంగా ఉందన్నారు. వరద ముంపుకు గురైన బాధితులను ఆదుకునేందుకు తమ వంతుగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టెంజు జిల్లా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం, టీయూడబ్ల్యూజే (టిజెఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రటరీ కొరకొప్పుల రాంబాబు, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్య, మందా మోహన్, శ్రీధర్, నాగేశ్వరరావు, సతీష్, బాబు, ఉమేష్, సాయి, విజయ్, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయాలి

### పిఎసిఎస్ చైర్మన్ , టిడిపి రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్
### చంద్రబాబునాయుడుపై నిరాధారణ ఆరోపణలు మానుకోవాలి
### పాడి కౌశిక్ రెడ్డిని పిచ్చాసుపత్రిలో చేర్పించాలి
### భారతదేశ సార్వభౌమ అధికారాన్ని విచ్ఛిన్నం చేస్తున్న కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి
### టిడిపి రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్



**నీలగిరి వార్త / సెప్టెంబర్ 14 నల్గొండ ప్రతినిధి :శంకర్**
వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ విలేకరుల సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై చేసిన ఆరోపణలు తీవ్రంగా ఖండించారు ఈ సమావేశంలో వేములపల్లి పిఏసిఎస్ చైర్మన్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు జడ రాములు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో గొడవను తెలుగుదేశం పార్టీ అధినాయకుడు పై నిరాదాల ఆరోపణలు చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని అతని పిచ్చాసుపత్రిలో చేర్పించాలని డిమాండ్ చేశారు టిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాదులో సెటిలర్లకు టికెట్లు ఇచ్చి టిఆర్ఎస్ పార్టీలో గెలిచిన తర్వాత ఈరోజు ప్రాంతీయ విభేదాలు తెచ్చి మాట్లాడడం సిగ్గుచేటు దీనిపై కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాంతీయ విభేదాలు భారతదేశ సర్వభౌమ అధికారాన్ని విచ్చిన్నం చేస్తున్న కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేసి అతని శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేమనపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి జాన్మియా నాయకులు ఎస్కే రసూల్, అనంతరెడ్డి, జడ మల్లేష్ యాదవ్, ద్రైద రాజు, వి రమేష్, గంగుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సహాకరించిన వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలిపిన పట్లోళ్ళ నాగిరెడ్డి



**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
జహీరాబాద్ యూత్ కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం పట్లోళ్ళ నాగిరెడ్డి మాట్లాడుతూ గత 30 రోజులుగా రాత్రి, పగలు అనక కష్టపడి జహీరాబాద్ అసెంబ్లీ అభ్యర్థిగా బలపర్చి ఓట్లు వేయించిన మా యూత్ కాంగ్రెస్ అగ్రిగేటర్ల కు, ఓట్లు వేసిన సోదర, సోదరీమణులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. నాకోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా ఋణపడి ఉంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల, అసెంబ్లీ, జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే శాంతి మార్గాన్ని నేర్పిన గ్రంథం శ్రీమద్భగవద్గీత





**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
జహీరాబాద్ పట్టణంలోని భవాని మందిర్ రోడ్ లో రాచన్నపేట్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద మహిళలు సామూహికంగా సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ గీత జ్ఞానవాయిని సభ్యులు మాట్లాడుతూ సంపూర్ణ మనశ్శాంతిని, ఐకమత్యాన్ని కుటుంబ సభ్యులంతా ఏకతాటిపై నడవడానికి సమాజమంతా శాంతి మార్గంలో నడవడానికి దిక్సూచి శ్రీమద్భగవద్గీత అని తెలిపారు. రాచన్నపేట్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికి అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

## నేడు ఖమ్మంలో చిట్యాల శ్వేతకు ఘన సన్మానం

**ఖమ్మం, నీలగిరి వార్తలు ప్రతినిధి సెప్టెంబర్ 15 :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు , వీరనారి చిట్యాల ఐలమ్మ ముని మనవరాలు , చిట్యాల ఐలమ్మ ఆశయ సాధన సమితి అధ్యక్షురాలు చిట్యాల శ్వేత తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమితులైన అనంతరం తొలిసారిగా ఖమ్మం విచ్చేస్తున్న సందర్భంగా వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం లో ఘనంగా సన్మానించనున్నట్లు ఆ కమిటీ జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , గౌరవ అధ్యక్షురాలు షేక్. నజిమా శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా గల హొటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఉదయం 10 గంటలకు చిట్యాల శ్వేత కు సన్మాన కార్యక్రమం తలపెట్టామని , ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న మల్లు నందిని



**ముదిగొండ నీలగిరి ప్రతినిధి సెప్టెంబర్ 14.**
బిముదిగొండలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పర్యటించారు. మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు నివాసంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వికలాంగులకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరవై ట్రైన్ సైకిలను పంపిణీ చేసారు. అనంతరం మండంలోని వివిధ గ్రామలలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా అయా గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేయనున్నారు. మల్లు నందిని తో ముదిగొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 8వ రోజు పూజలు





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం శనివారం దంపతులచే ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం శిష్య బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చీదెళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిరోజు నవరాత్రులు విగ్నేశ్వరునికి పూజలు నిర్వహించడానికి సహకరించిన భక్తులకు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నవరాత్రులు లో భాగంగా ఎనిమిదవ రోజు పెద్ద ఎత్తున భక్తులు మహిళలు హాజరయ్యారని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం మహా అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోమవారం ఉద్వాసన నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పానగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,కోశాధికారి కొత్త సుబ్బారావు ,కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న చాట్ల సుజాత

### తాటికోల్‌లో శ్రీ చైతన్య విద్యాలయంలో ఉపాధ్యాయురాలుకు గుర్తింపు



దేవరకొండ నీలగిరి వార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యజమానుల సంఘం (ట్రస్మా) ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయ రంగాల్లో విలువైన సేవలు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రంలో సత్కారాలు అందుకున్నారు. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామంలోని శ్రీ చైతన్య విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న తెలుగు పల్లి గ్రామానికి చెందిన చాట్ల సుజాత కు జిల్లా కేంద్రంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు ను జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. అనంతరం వారిది శాలువాతో సత్కరించి మెమొంటాను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్మ యజమాన సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనది. నేటి బాలలే రేపటి పౌరులు.. మరి ఆ పౌరులని సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత టీచర్లపై ఎంతగానో ఉంది. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా మారి విద్యార్థుల ఎదుగుదలకి ఎంతగానో కృషి చేస్తారు. నిజానికీ టీచర్ల గొప్పతనం ఏంటంటే వారు ఎంత కష్టపడి ఎంత జీతం తీసుకున్నా కలగని ఆనందం.. వారి దగ్గర చదువుకున్నవారు వారికంటే ఎక్కువ జీతం తీసుకున్నప్పుడు కలుగుతుంది. చిన్నప్పుడు వారి చెప్పిన విద్యాబుద్ధులే ప్రతి ఒక్కరి జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్దేవి అని వారు తెలిపారు.సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే ఉపాధ్యాయుడి పేరుతో ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం మన సంస్కృతిలో అంతర్భాగమైందన్నారు.

## అన్నదానం చేస్తున్న గజ్జల శివారెడ్డి

### వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం



నీలగిరి వార్తా/ సెప్టెంబర్ 14 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో ఎనిమిదవ రోజు శనివారం ఆయా మండపాల వద్ద భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జల శివారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపలా వద్ద వినాయకునికి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. రవళి పూర్ణాచారి, పానుగంటి వెంకటయ్య, ఎస్కే చాంద్ పాషా, కామిశెట్టి చత్రపతి, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, గిరి ముదిరాజ్, కంశెట్టి నాగరాజు, బేల్తి సత్తయ్య, గాదేపాక శ్రీకాంత్, జాల ముత్యాలు, నాంపల్లి సంజీవ, మోహన్ రెడ్డి, సురేందర్, కోరే శివ, కోరే జయరాం, ఎస్కే జాంగిర్, తిరుమణి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలు

కల్లూరు, సెప్టెంబర్ 14 నీలగిరి వార్త

మండల పరిధిలోని సెంచరీ టెక్నో పాఠశాలలో శనివారం జాతీయ హిందీ భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశంలో హిందీ అధికార భాషగా ఉందని, దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎక్కడికి వెళ్లినా హిందీలో మాట్లాడితేనే గాని విషయాలు అర్థం కావని చెప్పారు. భారత జాతీయ ఉద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారని తెలిపారు. కాబట్టి హిందీ ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని అందరూ జాగ్రత్తగా విని హిందీ నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు వ్యాసరచన, పద్య పఠనం, చిత్రలేఖనం, కవితలు, కవి పరిచయాలు, ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. చివరగా హిందీ



ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏగుపాటి కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఎండి బర్కతుల్లా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొండలరావు నగర్‌లోని విఘ్నేశ్వరుని కొలిచిన భక్తులు

### ఎనిమిదవ రోజు ఘనంగా దంపతులచే మండపం వద్ద పూజలు
### పూజలు చేసిన పాల్గొన్న భక్తులకు వరాలు ఇవ్వాలని విగ్నేశ్వరుని వేడుకోలు
### చివరిగా చేరుకుంటున్న పూజలు
### సోమవారం ఘనంగా నిమజ్జనం





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కొండలరావు నగర్ లో ప్రతిష్టించినటువంటి విఘ్నేశ్వరుని వద్ద శనివారం 8వ రోజు కేతావత్ లక్ష్మి మున్యా నాయక్, కేతావత్ సుశీల మకట్లాల్ కుటుంబ సభ్యులు విఘ్నేశ్వరునికి మండప పురోహితుడు గంప శశి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రులు ఉదయం సాయంత్రం పూజలు నిర్వహించిన కుటుంబాల భక్తులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ధన ధాన్యాలు ఉద్యోగ విద్యా అవకాశాలు పాడిపంటలు వ్యాపార అభివృద్ధి జరగాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. దిగ్విజయంగా ఎనిమిదవ రోజు స్వామివారికి పూజ నిర్వహించామని సోమవారం అంగరంగ వైభవంగా స్వామి వారిని ఉద్వాసన కార్యక్రమంతో పాటు నిమర్జన కార్యక్రమము నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మహా అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కేతావత్ హనుమ నాయక్, వాంకునవత్ లిమ్యా నాయక్, కేతావత్ వనిపాల్ ,రాధాకృష్ణ, కేతవత్ మున్నా, వాంకునావత్ తౌర్య, నూతనగంటి రామలింగం, సముద్రాల శ్రీనివాస్, వెంకటయ్య ,ఈశ్వరయ్య, హరిలాల్,సుభాష్,మకట్లాల్, పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్

### హిందీ పై వ్యాసరచన వక్తృత పోటీలు
### విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేత
### దేశవ్యాప్తంగా హిందీ భాషకు ప్రత్యేక గుర్తింపు
### దేశవ్యాప్తంగా వందకు 70 శాతం మంది హిందీ భాష మాట్లాడుతారు
### హిందీ పై పట్టు సాధిస్తే విజయం చేరువవుతుంది
### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో హిందీకి ఎక్కువ ప్రాధాన్యత
### పలు సంస్కృతిక కార్యక్రమాలు
### ప్రతి విద్యార్థి హిందీ పై మక్కువ పెంచుకోవాలి ఉపాధ్యాయుడు లెంకలరామ్ రెడ్డి





దేవరకొండ నీలగిరి వార్త

దేశ విదేశాలలో సైతం హిందీ మాట్లాడే వారి యొక్క సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ప్రపంచాన్ని చుట్టి రావడం కోసం హిందీ ఇంగ్లీష్ తప్పనిసరి అని తిదేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. హిందీ దివస్ సందర్భంగా శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్ తిదేడు లో హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు, హిందీ భాష ప్రాముఖ్యత గురించి, వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు పద్మ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు లెంకల రామ్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ భాష హిందీని నేర్చుకున్నట్లయితే దేశవ్యాప్తంగా ఏ ప్రాంతంలోనైనా ఉద్యోగ ఉపాధి పొందవచ్చని దేశంలో 70% పైగా హిందీ భాషను మాట్లాడతారని అంతేగాకుండా ప్రపంచంలోనే హిందీ భాష మాట్లాడడంలో రెండవ స్థానంలో నిలిచిందని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో హిందీకి చాలా ప్రాముఖ్యత ఉంటుందని అందుకే పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు హిందీ భాషను చక్కగా నేర్చుకొని భవిష్యత్తులో వారు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ,, ఎర్ర శ్రీరాములు, బి. శ్రీరాములు, పాల్వాయి వాసుదేవ రెడ్డి, విష్ణుకాంత, చందులాల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా హిందీ భాష గురించి విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## ఖబడ్దార్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### మాడుగులపల్లి టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్ కే రసూల్

నీలగిరి వార్త /సెప్టెంబర్ 14 నల్గొండ జిల్లా ప్రతినిధి

మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ రసూల్ విలేకరుల సమావేశంలో శనివారం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు పూర్తిగా ఖండిస్తున్నాం ఆడవాళ్ళని అడ్డం పెట్టుకొని రాజకీయంతో సంబంధం లేనటువంటి చిన్న కూతురు కూడా వదలకుండా రాజకీయ ప్రచారం చేయించి ఈసారి నేను ఓడిపోతే మా కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించి గెలిచినటువంటి నువ్వు కూడా మా చంద్రబాబు గురించి మాట్లాడతావా పాడి కౌశిక్ రెడ్డి నీకు దమ్ము ధైర్యం ఉంటే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించు అంతేకానీ నీకు సత్తా ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎదుర్కో కానీ నీకు అంత శక్తి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదిరించు కాని తెలుగుదేశం పార్టీపై బురదజల్లే జల్లే ప్రయత్నం చేస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మీ ఇంటి ముందు నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అంతేకానీ ఎవర్ని కూడా ఒక్క మాట అన్నటువంటి మా చంద్రబాబు నాయుడు పై అవాకులు చివాకులు పేలితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కట్ట అనంతరెడ్డి మాజీ వార్డు మెంబరు రాచూరి అంజయ్య జానిమియా జాన్ రెడ్డి అఫ్జాల్ తదితరులు పాల్గొన్నారు.



## వాకదాని సాయి యాదవ్‌ని అభినందించిన పొంగులేటి



ముదిగొండ నీలగిరి వార్త సెప్టెంబర్ 14

ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య తనయుడు సాయి కృష్ణ యాదవ్ గత కొన్ని రోజుల క్రితం నేపాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీలలో గెలుపొంది సిల్వర్ మెడల్ పతాకాన్ని అందుకున్నారు.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో కలిసి పూల బొకే ఇచ్చి అభినందించి ఇంకా గొప్ప గొప్ప స్థాయి పోటీలలో పాల్గొని జిల్లా కి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు.ముదిగొండ మండల పొంగులేటి క్యాంప్ ఇన్చార్జి దేవరపల్లి అనంతరెడ్డి, న్యూ లక్ష్మీపురం గ్రామ మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య,మండల సేవాదల్ మాజీ అధ్యక్షులు ఊరుకొండ రాజు,నాయకులు ఖాసీం బాబు,బసవయ్య , ప్రశాంత్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## నర్సింహుల గూడెం గ్రామంలో ఫీవర్ సర్వేనిర్వహణ

### డెంగ్యూతో ఆందోళనచెందవద్దు
### లింగం రామకృష్ణలిడెంగ్యూ నివారణ నోడల్ పర్సన్







మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14

మునగాల మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రేపాలపరిధిలోని నర్సింహులగూడెం గ్రామం నందు డెంగ్యూ నివారణ పర్సన్ లింగం రామకృష్ణ మాట్లాడుతూ, పరిసరాల పారిశుధ్యం మరియు దోమల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు.. ప్రతి ఒక్కరు పరిశుభ్రంగాఉంటూ రోగాల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు.ప్రస్తుత వర్షాకాలంలో తీవ్రంగావ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, మెదడువాపు, హెపటైటిస్ బి కామెర్లు, టైఫాయిడ్ పలు రకాల వ్యాధులను అరికట్టడానికి పరిశుభ్రమైన నీరు,ఆహారం, పారిశుద్ధ్యంతోనే సాధ్యమని ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. గృహాల మధ్యలో పెంటకుప్పలు లేకుండా చేయాలి, మరుగుదొడ్లనే వాడాలి .మలవిసర్జన బయటచేయరాదు ఏడీస్ ఈజిప్టీ దోమమంచినీళ్లలోనే పెరుగుతుంది కాబట్టి ఇది డెంగ్యు జ్వరాన్ని కలగజేస్తుంది దోమల పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలి దోమ తెరలను వాడాలి.. గ్రామములో ఆశ వర్కర్లతో ఫీవర్ సర్వే నిర్వహిం చి మందులను పంపినీ చేశారు..దోమల నివారణ కోసం నీటి గుంటలో ఆయిల్ బాల్స్ వేశారు,మురుగు కాలువల్లో టెమీఫాస్ ద్రావణాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో పిచికారి చేపించారు.. ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల చెప్పులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నారు ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు..వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గృహాల్లో దోమల నివారణకోసం ప్రతిఒక్కరు బాధ్యత తీసుకోవాలి.వీదులలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగింది, ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగాఉండాలని తెలిపారు, ఈకార్యక్రమంలో ఆరోగ్యవిస్తరణ అధికారి భాస్కర్ రాజు,ఏఎన్ఎం పద్మ, గ్రామపంచాయతీకార్యదర్శి ఉదయ్ కుమార్,సిబ్బంది పరశురాములు, సురేష్ ,ఆశవర్కర్ లు లక్ష్మి ,సుధారాణి, విజయలక్ష్మి(మాణిక్యమ్మ) తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలకు నిమజ్జానికి అనుమతులు లేవు

### ఎస్సై ప్రవీణ్ కుమార్





మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14

మునగాల: మండల పరిధిలోనిగణేష్ విగ్రహకమిటీ సభ్యులకు తెలియ పరచడం ఏమనగా.బరకత్ గూడెం దగ్గరలో ఉన్నటువంటి (ఎన్.ఎస్.పి.) కెనాల్‌లో వినాయకులను నిమజ్జనం చేయడానికి అనుమతులు లేవని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు, మీయొక్క విగ్రహాలను మీ యొక్క గ్రామంలోని చెరువులవద్ద నిమజ్జనం చేయగ లరని, దయచేసిఎవరూ కూడా మీ విగ్రహాలని సాగర్ ఎడమ కాలువ కెనాల్ దగ్గరికి తీసుకురాకూడదు. వినాయక కమిటీసభ్యులు అందరూ కూడా సహకరించగలరుకోరారు. ఈ కార్యక్రమంలో, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేదశ్రీ జువెలరీ వర్క్స్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



నీలగిరి వార్త /సెప్టెంబర్ 14 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

వేములపల్లి ఎస్సీ క్యాంప్ గంగాభవాని యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది అన్న ప్రసాద ధాత వేద శ్రీ జ్యువెలరీ వర్క్స్ జిల్లేపల్లి సంతోష్ కుమార్ లిఖిత దంపతులు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గంగాభవాని యూత్ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి

### వ్యవసాయ మార్కెట్లో ని వినాయక విగ్రహం వద్ద అన్న ప్రసాద వితరణ





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని అడ్తీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రెటరీ మాడుగుల నవీన్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ నందు 12వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అన్నదానం దాతలు పైడిమర్రి రమేష్, సువర్ణ , కక్కిరేణి శ్రీనివాస్, మాడుగుల ప్రవీణ్ కుమార్, సతీష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 12 సంవత్సరాలుగా దేదీప్యమానంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు, మహా జ్యోతి ప్రజ్వలన కూడా నిర్వహించినట్లు తెలిపారు. అన్నదానం మహాదానమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్తీ అసోసియేషన్ మాజీ జాయింట్ సెక్రెటరీ మాడుగుల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్లో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బి, శ్రీశైలం, బి, శరత్, బి, నాగ రావు, వి, సురేష్, పి, శ్రీనివాస్, జి, రామారావు, అయ్యప్ప, శ్రవణ్, రవికుమార్, ఎం, సొదయ్య, నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, సిహెచ్, వెంకన్న, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకునితో ఉత్సవాలు జరపాలి



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

పర్యావరణ పరిరక్షణ కోసం వచ్చే సంవత్సరం పట్టణంలో మట్టి వినాయకుని విగ్రహాలు పెట్టి గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్ అన్నారు. సూర్యాపేట 48 వ వార్డు వాణిజ్య భవన్ వ్యాపారులు నెలకొల్పిన మట్టి వినాయక విగ్రహం వద్ద శనివారం నాడు జరిగిన అన్నదానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 16 న జరిగే గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో వ్యాపారులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి కిరణ్, అజిత్, మిట్టకోల యుగంధర్, మధు మీడియా, రోహిత్, సందీప్, సృజన్, యర్రమళ్ల ప్రసాద్ కుమార్ , కుక్కడపు భిక్షం, సందీప్, వెంకటేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్ నగర్ వినాయక మండపం దగ్గర అన్నప్రసాద వితరణ

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:



స్థానిక కొండమల్లేపల్లి పట్టణం నందు హైదరాబాదులో భరత్ నగర్ కాలనీ నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అన్నప్రసాద విత్తరణ కి సహకరించిన దంపతులు చందా వెంకటేశ్వర్లు లలిత గార్లను ఘనంగా సన్మానించారు. ఇట్టి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గౌడ్ ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ప్రారంభించారు. ప్రతి రోజు వినాయక మండపం వద్ద స్థానిక కాలనీలోని భక్తులు అందరూ పూజలో పాల్గొని భగవంతుని సన్నిధిలో భక్తి పాటలతో స్మరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమం నందు స్థానిక సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ ముత్యాల రామమూర్తి, మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరు యుగంధర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వేమన రెడ్డి, మాడుగుల యాదగిరి, ఊట్కూరి శ్రీనివాసరెడ్డి ,కర్నాటి శ్రీనివాస్, ఎర్రమాద గోవర్ధన్ రెడ్డి , కొడిధాల వెంకటయ్య, శ్రీనివాస్, కొరివి శ్రీనివాస్ చందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి మంగళ హారతులు

### 108 మంది మహిళల చే మంగళహారతి
### మంగళ హారతులతో హోరెత్తిన దేవాలయం
### హారతి పవిత్రతను తెలియజేసిన ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్యం
### ఇంటిలో దీపం వెలిగించి హారతి గైకొనాలి
### జ్యోతి దర్శనం పునర్జన్మ ప్రాప్తి





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా 108 మంది వాసవి మహిళలచే మంగళ హారతి కార్యక్రమాలు ఘనగా నిర్వహించారు. ఈ హారతి కార్యక్రమాలు పంచముఖ హారతి, శంకు హారతి, మత్స హారతి, హంసహారతి, నంది హారతి, చక్ర హారతి, కుంభ హారతి వేద పండితులచే హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాల్గొన్న మహిళలకు డ్రా తీసి ఇమ్మడి భద్రయ్య చంద్రకళ సౌజన్యంతో వారికి బహుమతి అందజేశారు. పుష్పం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యంగా అధ్యక్షుడు చిదేళ్ళ వెంకటేశ్వర్లు శ్రీదేవి కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ జయ కోశాధికారి కొత్త సుబ్బా రావు ఉప్పల శ్రీనివాసులు నీల సంజీవ్ కుమార్ పందిరి శ్రీనివాసులు శ్రీదేవి, గార్లపాటి రాజని, బెజవాడ మల్లేశ్వరి, కుంచకూరి శిరీష, మంచి కంటి పద్మ, పానుగంటి వనజ, సముద్రాల రేణుక,నాళ్ల విజయ దామర చంద్రకళ విజయ, గార్లపాటి కల్పన పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి మరణం సిపిఎంకు తీరని లోటు



నీలగిరి వార్త, కొండమల్లేపల్లి :

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం భారత ప్రజాతంత్ర ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ భారత ప్రజానీకానికి శ్రామిక వర్గానికి కామ్రేడ్ సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు ఆయన ఆశయ సాధన కొరకు కార్యకర్తలు అందరూ అలుపెరగని పోరాటాలు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం చింతపల్లి మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య కొండమల్లేపల్లి పాత బజారు శాఖ కార్యదర్శి శ్రీనివాసు ఆర్ సత్యనారాయణ ప్రజా సంఘాల నాయకులు అందుగుల్ల కేశవులు ఆర కంటి ఆంజనేయులు వెంకటయ్యఏర్పులమహేష్ పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని మండపం వద్ద దత్తాత్రేయ పూజ

### శివానంద స్వామిచే ప్రవచనాలు హోమం
### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు
### అన్న ప్రసాదం వితరణ





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం శ్రీ గీతా సత్సంగ సమితి వారిచే గీతా పారాయణం దత్తాత్రేయ గణపతి అభిషేకం దత్తాత్రేయ యజ్ఞం భజన ఉపన్యాసం శాంతి మంత్రాలచే కార్యక్రమాలను నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపం వద్ద భక్తులచే విఘ్నేశ్వరునికి పూజలు నిర్వహించామని శ్రీ శివానంద స్వామిచే ప్రవచనాలను వినిపించారని తెలిపారు .అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అత్యంత వైభవంగా యజ్ఞం దత్తాత్రేయ పూజ కన్నుల పండుగగా సాగింది పెద్ద ఎత్తున హాజరైన భక్తులు మహిళలు దత్తాత్రేయ యజ్ఞంలో పాల్గొని పునీతులు అయినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని మండపంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 14వ విఘ్నేశ్వరుడి ప్రతిష్ట
### కన్నుల పండుగగా సాగిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం
### పెద్ద ఎత్తున హాజరైన మహిళలు
### సాక్షాత్తు తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని దర్శించిన తరహాలో కళ్యాణం
### దర్శనం చేసుకున్న భక్తులు కల్యాణంలో పాల్గొన్న దంపతులు
### మహాఅన్నప్రసాదం వితరణ



దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ ఎక్స్ రోడ్ లోని విఘ్నేశ్వరుని మండపం వద్ద శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా కన్నుల విందుగా సాక్షాత్తు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే స్వామివారి కల్యాణాన్ని కనులకు కట్టినట్టుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి కళ్యాణాన్ని భక్తులందరికీ వీక్షించే విధంగా ఎల్ఈడి ని ఏర్పాటు చేశామని తద్వారా మహా పురుషుని యొక్క కళ్యాణాన్ని వీక్షించే భాగ్యం అందరికీ కల్పించామని తెలిపారు. వేద పండితులు మంత్రోచ్చరణలతో మండపం కళ్యాణ ఘట్టాలను పూర్తి వివరాలను అర్థాలను వినసొంపుగా వినిపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు కానుకలను సైతం కన్యాదానంగా సమర్పించుకున్నారు. అనంతరం భక్తుల కోసం మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాలపురంలో గణేష్ ఉత్సవాలు





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట 36 వ వార్డు గోపాలపురం ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాల నుండి గణేష్ ఉత్సవాలు ఎటువంటి ఆటంకాలు లేకుండా గణనాధుని ఆశీస్సులతో మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ ల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాచకొండ కృష్ణ అన్నారు. శనివారం నాడు గణేష్ విగ్రహం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. వార్డుకు చెందిన కుంచల కొండయ్య సింగమ్మ దంపతులు, కుంచల మల్లికార్జున్, కృష్ణ , వంగాల సుధీర్ రెడ్డి, ఇందు శ్రీ లు అన్నప్రసాద దాతలుగా విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు చక్రహరి నాగరాజు, వార్డు నాయకులు ఎల్గూరి రామ్మూర్తి, మోత్కూరి సందీప్, గుడిసె శేఖర్, ప్రదీప్, అజయ్, విజయ్, లక్కి, చారి, వసంత, ప్రశాంత్, కార్తీక్, యూత్ క్లబ్ మరియు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మద్దిరాల నీలగిరి వార్త సెప్టెంబర్ 15

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శనివారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిల మల్లు ఆదేశాల మేరకు మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఖమ్మం కన్నబిడ్డ తుంగతుర్తి ముద్దుబిడ్డ టైగర్ రాం రెడ్డి దామోదర్ రెడ్డి అని కొనియాడారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చామకూరి మల్లయ్య పాష బోయిన నాగయ్య పగిళ్ల శివాజీ బత్తుల సాయి మనోజ్ భక్తుల ఏసోబు రవి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకపూజలు

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14





మునగాల:గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా మునగాల మండల కేంద్రంలో పలుచోట్ల జరిగిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్ట్ గంధం సైదులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వంగవీటి గురుమూర్తి, పెనుగొండ దుర్గాప్రసాద్, పెనుగొండ చలపతి, నల్లపాటి నాగేశ్వరరావు, చక్క కిషోర్, దాసరి వెంకన్న, దేవరం శ్రీనివాసరెడ్డి, లింగారెడ్డి, మెడిసినమెట్ల ఆంజనేయులు, ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ చెరుకు బాబు,తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

### సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం
### సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే
### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి
### సిపిఐ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు





దేవరకొండ నీలగిరి వార్త

నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ దేవరకొండ మండల సమితి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల విగ్రహాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సాయుధ పోరాట వారోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాటి నైజాం వ్యతిరేక పోరాటంలో బిజెపి పాత్రే లేదని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, ప్రభుత్వం కపట నాటకము ఆడుతున్నదని విమర్శించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్థ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. బీజేపీ కు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు.

**జూలూరు లింగయ్యకు నివాళులర్పించిన పార్టీ నాయకులు**

దేవరకొండ పట్టణానికి చెందిన జూలూరు లింగయ్య స్థూపం వద్ద పార్టీ నాయకులు నివాళులర్పించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ జూలూరు లింగయ్య అమరవీరుల జ్ఞాపకార్థంగా ఆయనను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించామని తెలిపారు. కార్యక్రమంలో జూలూరు జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అన్నదానం



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 14**

మునగాల మండల కేంద్రంలోని వాసవిభవంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని కమిటీ సభ్యులు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమంలో మునగాల మండలం ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య పెద్దలు నల్లపాటి శ్రీనివాస్,అర్వపల్లి శంకర్, కందిబండ సత్యనారాయణ, వంగవీటి గురుమూర్తి, పెనుగొండ వెంకట దుర్గాప్రసాద్, నల్లపాటి శ్రీనివాస్, (శ్రీను ఫ్యాన్సీ), కందికొండ మంగేష్, అరవపల్లి ప్రవీణ్, నల్లపాటి ఉమా, మరియు ఆర్యవైశ్య మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీ ఫేస్ -2లో ఘనంగా గణనాథునికి పూజలు





**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 14):**

,పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిధి 4వ,వార్డు లో వైభవంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సాయినగర్ కాలనీ ఫెస్-2 శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో నెలకొల్పిన గణపయ్యకు భక్తి శ్రద్ధలతో నిర్వహకులు పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాథుని పూజ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ప్రారంభించారు.కౌన్సిలర్ స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజలందరి పైన గణపయ్య ఆశీస్సులు ఎల్లవేళలా అందించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహకులు మాట్లాడుతూ ప్రతి యేటా సుమారు 500 మంది భక్తులకు అన్నవితరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీష్ చారి, మనోహర్ రెడ్డి,చరణ్ రెడ్డి, వంశీదర్ రెడ్డి,కౌశిక్, విజయ్ గౌడ్, సాయి విష్ణు వర్దన్,ప్రీతమ్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కార్తీక్ ,ఇటుకల మహేందర్ రెడ్డి ,కాలనీ వాసులు భక్తులు ,కాలనీ వాసులు భక్తులు, ఆదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా క్రేన్లను జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ సూచన మేరకు వినాయక నిమర్జనం సందర్భంగా జెండా ఊపి క్రేన్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. శనివారం కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని వినాయక నిమజ్జనం సందర్భంగా జెండా ఊపి క్రేన్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, విలీన గ్రామాల్లో గణేష్ నిమజ్జానికి క్రేన్ల ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే భారీ విగ్రహాలను క్రేన్ల సహాయంతో వేయాలని ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన రాజన్న ఆలయ అర్చకులు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు గా విధులు నిర్వహిస్తున్న బావుసాయిపేట శ్రీనివాస్ చర్లపల్లి భాను లకు ముఖ్య అర్చకులు పదోన్నతి కలిపిస్తూ ఆలయ ఈఓ వినోద్ రెడ్డి ఈ రోజు శని వారం న ఆలయ ఈఓ కార్యాలయంలో ఉత్తర్వులను అందజేశారు ఈ కార్యక్రమంలో పరిపాలనా విభాగం ఏఈఓ శ్రవణ్ పర్యవేక్షకురాలు పూజిత సీనియర్ అసిస్టెంట్ మంద సామి పురాణం వంశీ నరేష్ ప్రధాన అర్చకులు ఈశ్వరిగారి సురేష్ తదితరులు ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ముచ్చర్ల మోహన్ రెడ్డి



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**



ఎకమామిడి గ్రామంలోని నవోదయ యువజన సంఘంలోని మహాగణపతి గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకుంటూ ఘనంగా పండుగను జరుపుకోవడం జరిగింది పండుగను ఉద్దేశించి గ్రామానికి చెందిన ముచ్చర్ల మోహన్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో నవోదయ యువజన సంఘం లోని వినాయక విగ్రహం దగ్గర తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఎంతో ఆనందంతో పూజ చేయించి అందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ. వినాయకుడికి గత రెండు సంవత్సరాలుగా మా గ్రామ అయినటువంటి ఎకమామిడి గ్రామంలో నవోదయ యువజన సంఘంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి పదిమందికి అన్నం పెట్టడంలో ఎంతో సంతోషం ఉందని అన్నదాత సుఖీభవ అన్నట్లు ప్రతి ఒక్కరు నన్ను ఆప్యాయంగా పలకరించి నాతోటి యువకులు పెద్దలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించడంతో ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు వినాయకుడి ఆశీర్వాదంతో ప్రతిసారి అందరు సంతోషంగా ఉండాలని గ్రామ ప్రజలు ఎల్లవేళల సుఖసంతోషాలతో వెలగాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఎక్మామిడి గ్రామ మాజీ సర్పంచ్ మహమ్మద్ రఫీ , ఉప సర్పంచ్ కృష్ణ ,మూడో వార్డ్ నంబర్ మొగులు జాల వెంకటయ్య, నాలుగో వార్డ్ కౌన్సిలర్, ముక్కు రవికుమార్, పన్నెల రవికుమార్, ముక్కు లక్ష్మయ్య, ముక్కు రాజు, గడ్డం రాజేందర్, గొర్రె చంద్రశేఖర్, మొగులు జాల బాలయ్య, గడ్డం శంకరయ్య, దేవరంపల్లి గాలయ్య, ముక్కు కుమార్, ముక్కు రాము, ముక్కు అంతయ్య, గడ్డం శివకుమార్, బట్ట రవికుమార్, గడ్డం ప్రవీణ్ కుమార్, పెల్లిమడుగు నరసింహులు, బట్ట అనంతయ్య, గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బొడ్డు బిక్షపతి గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు14):**

తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షులుగా నేడు గాంధీ భవన్ లో ప్రమాణ స్వీకారం చేయబోతున్న ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన హయత్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా లా,హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ బొడ్డు బిక్షపతి గౌడ్. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ.. బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గత 38 సంవత్సరముల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ విద్యార్థి దశలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 1986లో నిజమాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మరియు జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేసినారు. 2013- 14లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా పని చేసినారు. ఆ తరువాత పిసిసి కార్యదర్శిగా అధికార ప్రతినిధిగా ప్రధాన కార్యదర్శిగా 201 8లో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ మ్యానిఫెస్టో కన్వీనర్ గా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాక అధ్యక్షుడిగా, 2023లో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ సభ్యునిగా, జనవరి 2024లో శాసనమండలి సభ్యునిగా, సెప్టెంబర్ 6 2024 నాడు నూతన టీపీసీసీ అధ్యక్షులు గా నియమితులై సెప్టెంబర్ 15 నాడు గాంధీ భవన్ లో ప్రమాణస్వీకారం చేయబోతున్నా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం చాలా అనందంగా ఉందని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు



చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు.

## రక్తహీనతను ఎనిమీయను పారదోలాలి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ మాసం రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా కొనసాగించబడుతుంది. ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ సలహాలతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించబడుతుంది. మొత్తం 587 అంగన్వాడీ కేంద్రాలలో గానూ మొదటి దపాలో ఈరోజు గర్భిణీలు సుమారు 56 కేంద్రాల పరిధిలో గర్భిణీలు బాలింతలు పిల్లలకు కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు వారి సిబ్బంది అన్ని ప్రాథమిక వైద్య కేంద్రాలలోని వైద్యులు మెడికల్ ఆఫీసర్లు ఆశ మరియు అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం వేములవాడ పట్టణము మారుపాక లింగంపల్లి హనుమాజీపేట బొల్లారం మంగళపల్లి గ్రామాలలో సందర్శించడం జరిగింది. అక్కడ జరుగుతున్న రక్తహీనత నిర్ధారణ పరీక్షలను పరిశీలించడం జరిగింది అలాగే రక్తహీనత లోపం కనపడిన వారికి మిగతా లబ్ధిదారులందరికీ రక్తహీనతను అధిగమించడానికి ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో వివరించడం జరిగింది ఆకుకూరలు చిక్కుడు జాతి విత్తనాలు మొలకెత్తుతున్న విత్తనాలు చికెన్ ఫిష్ స్థానికంగా లభించే అటువంటి అన్ని రకాల ఆకుకూరలు పాలకూర మెంతికూర తోటకూర బచ్చలి కూర గోంగూరతో పాటు తృణధాన్యాలు మిల్లెట్స్ అయినటువంటి రాగులు సజ్జలు జొన్నలు కొర్రలు లాంటి ఆహార పదార్థాలను విరివిగా తీసుకోవాలని తప్పనిసరిగా వాడాలని సూచించారు మన ఆహార పదార్థాల్లో అన్ని రకాలైనటువంటి ఈ సమతుల ఆహార పదార్థాలు ఉండాలని సూచించారు మనం వైద్యశాలకు వెళ్లి నిర్ధారణ పరీక్షలు మందులకు ధనాన్ని దుర్వినియోగం చేసుకునే బదులుగా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ సుచరిత సూపర్వైజర్ అంజమ్మ డి హబ్ కోఆర్డినేటర్ రోజా సఖి కౌన్సిలర్ సుమలత అంగన్వాడీ టీచర్లు వాణిశ్రీ భారతి అమృత శారద స్వరూప వజ్రమ్మ ఆయాలు ఆశాలు హెల్త్ సూపర్వైజర్లు మొదలైన వారు పాల్గొన్నారు.



## మార్కెట్ విక్రయదారుల సమస్యలపై ఏఐటీయూసీ ధర్నా



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ కూరగాయల మార్కెట్ విక్రయదారుల సమస్యలపై ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా సంవత్సరాల తరబడి వేములవాడ కూరగాయల వ్యాపారులతో చుట్టు పక్కల గ్రామాల రైతులు సైతం ఇక్కడికి వచ్చి కూరగాయలు అమ్ముతున్నారని ఎక్కువ మంది మహిళలు అమ్మకం దారులుగా ఉన్నారని వారికి కనీస సౌకర్యాలు మరుగుదొడ్లు మూత్రశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని గతంలో కొంత మేర పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారని కనీసం స్మశానవాటికలో గల టాయిలెట్స్ ను వాడుకుందామన్నా దానికి తాళం వేయడంతో ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కూరగాయల మార్కెట్టుకు కూడా విక్రయదారులే పందిర్లు వేసుకొని అమ్ముకుంటున్నారని ఎలాంటి సౌకర్యం కల్పించని మున్సిపల్ వారు తై బజార్ రుసుము మాత్రం వసూలు చేస్తున్నారని వీళ్ళ నుండి ఆదాయం వస్తున్నప్పుడు ఎందుకు సౌకర్యాలు కల్పించరని అన్నారు. ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణుశాంతక్కఇతర కూరగాయల వ్యాపారులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పెద్ద చెరువు సందర్శించిన జిల్లా ఎస్పీ



**నీలగిరి వార్త**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని వినాయక నిమజ్జనం జరిగే ఎల్లారెడ్డి పెద్ద చెరువును కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ శనివారం రోజు సందర్శించారు. నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, చుట్టూ రక్షణ చర్యలు, ప్రజా జాగ్రత్తలను పరిశీలించారు. ఈ సందర్భనలో ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.చెరువులో పూర్తిగా నీరు ఉన్నందున చిన్నపిల్లలు నీటిలో దిగకూడదని జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం సమయంలో భక్తులు, ప్రజలు ఇలాంటి ప్రమాదాలు కాకుండా అవాంఛనీయ సంఘటనలను జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు సీఐ రవీంద్ర నాయక్ ఎస్సై మహేష్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగందన గ్రామంలో అన్నదానం





**షాద్ నగర్ నీలగిరి వార్త**

షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం లింగం దన గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు ఎడ్మా చిన్న నరసింహా రెడ్డి రామాలయం గణేష్ మండపం దగ్గర అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## బంధువుల ఇళ్లే వారి టార్గెట్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బంధువుల ఇళ్లే టార్గెట్ చేసుకొని దొంగతనాలు చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు గజ్యానాయక్ తండాలో ఈనెల 2న చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్టు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు. తండాలో చైన్ స్నాచింగ్ కు గురైన పందిరి రాజవ్వకు నిందితులు బంధువులు కావడం విశేషం. చైన్ స్నాచింగ్ కేసులో నేరస్తులైన మ్యాడం సంతోష్, గడి ముందటి మానసలను వెహికల్ చెకింగ్ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారు. వీరికి అప్పులు ఎక్కువకావడంతో వాటిని తీర్చడానికి వరుసకు మేనత్తయిన రాజవ్వ మెడలో నుండి చెయిన్ దొంగిలించారు. దొంగిలించుకుని వెళ్లిన చైన్ ను విక్రయించడానికి బైక్ పైన వెళ్తుండగా పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన వివరించారు.



నాగిరెడ్డిపేట్ హెడ్ క్వార్టర్‌లో బాలల గణేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు మన ఎమ్మెల్యే మదన్మోహన్ గారికి మినిస్టర్ పదవి రావాలని బాలగణేష్‌కి పూజలు చేశారు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ గారు మరియు విలేజ్ కమిటీ సభ్యులు కుమ్మరి విట్టల్ మన్నె మల్లేశం మన్నేయాదగిరి యూత్ అధ్యక్షులు పల్లె రాజు భీమయ్య జక్కుల శేఖర్ కురుమ దుర్గయ్య సంపత్ కుమార్ మేకల నర్సింలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ మహా గణనాథుని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఖైరతాబాద్‌లో కొలువైన 70 అడుగుల శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతిని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు అనంతరం అర్చకులు ప్రభుత్వ విప్‌కు ఆశీర్వచనాలు అందించారు ప్రజ లంతా సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుణ్ణి ప్రార్థించారు.

## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపలి నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్, శివాజీ నగర్, ఆదర్శ్ నగర్, ఆదర్శ్ నగర్ రోడ్డు నెం1, నల్లగండ్ల హుడా, సుదర్శన్ నగర్ మరియు పలు గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రామ్ మోహన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, జనార్దన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్, వినయ్ గణేష్ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీలను సందర్శించి సమస్యలను తెలుసుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి నగర్ లో వర్షాకాలంలో సందయ్య నగర్, రాజీవ్ గ్రుహకల్ప, పాపిరెడ్డి కాలనీ, సురభి కాలనీ, ఆరంభ టౌన్షిప్ చుట్టుపక్కల నివాసితులు బయటికి వెళ్లలేని పరిస్థితుల్లో చాలావరకు దారుణంగా ధారిలేని ఇబ్బందిని ఎదుర్కొంటున్న పరిస్థితుల దృష్ట్యా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమస్య పరిష్కార దిశగా తక్షణమే 50లక్షల రూపాయలను మంజూరు చేయించి లింకు రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలనే సంకల్పంతో ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసి, లింకు రోడ్డును ప్రారంభించేందుకు యుద్ధప్రాతిపదికన టెండరు వేయించి పనులను ప్రారంభిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి హెచభాస్కర్, వార్డ్ మెంబర్ రాంబాబు, రమేష్, వేణు గోపాల్ రెడ్డి, ప్రభాకర్, రమణయ్య, లింగ రెడ్డి, జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్ర బాబు నాయుడి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వాక్యలను వెనక్కి తీసుకోవాలి : కొడాలి రవి కుమార్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



బీఆర్ఎస్ పార్టీలోని ఎమ్మెల్యేల మధ్య జరుగుతున్న వివాద సందర్భంగా.. ప్రెస్‌మీట్‌లో కౌశిక్ రెడ్డి మా పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అసందర్భంగా తీసుకొచ్చి మాట్లాడిన మాటలను తెలంగాణ తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. బీఆర్ఎస్ పార్టీలో కౌశిక్ రెడ్డి, గాంధీల మధ్య జరుగుతున్న వివాదాల మధ్యలోకి మా నాయకుడు చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చి నిందలు మోపడం సిగ్గుచేటు. కౌశిక్ రెడ్డి బుద్ధి హీనతతో, జ్ఞాన హీనతతో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం ఆ పార్టీకి అలవాటుగా మారింది. గతంలో అనేక సందర్భాలలో చంద్రబాబు కి సంబంధంలేని విషయాలలో కూడా చంద్రబాబు పై నిందలు మోపి చంద్రబాబు ప్రతిష్ఠను దెబ్బతీసి, తద్వారా తెలుగుదేశం పార్టీని దెబ్బతీయాలనే నీచ రాజకీయాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. రాష్ట్రాలుగా విడిపోయినా రెండు తెలుగు రాష్ట్రాలు దేశంలో నెంబర్ వన్‌గా ఉండాలనేదే తెలుగుదేశం పార్టీ విధానం. మా నాయకుడు చంద్రబాబు గారు ఈ విషయాన్నే అనేక సందర్భాలలో చెప్పడం కూడా జరిగింది.
నిన్నటి దాకా మీరు జగన్ మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో పని చేశారా?
వరదల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టం జరిగి వారిని ఆదుకునే పనిలో మా నాయకుడు శ్రమిస్తుంటే ఇటువంటి వివాదాలలోకి ఆయనను లాగడం ఎంత వరకు సబబో కౌశిక్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నాం.
హైదరాబాద్, సికింద్రాబాద్‌తోపాటు సైబరాబాద్‌ను అభివృద్ధి చేసి మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు దే. ఈ విషయాన్ని మీ నాయకుడు కేటీఆర్ గారే ఒప్పుకున్నారు. ఓడిపోయిన బీఆర్ఎస్ నాయకులకు ఇప్పటికీ బుద్ధి రావడం లేదు. ప్రాంతీయ విబేధాలను రెచ్చగొట్టడం మానుకుని ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడితే మంచిది.
కేసీఆర్ మొదటి ఐదు సంవత్సరాల పాలనలో మహిళలకు మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారు. కేటీఆర్ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారు. ఈ క్రమంలో నిన్నటి వివాదంలో చేతకాకపోతే పది మంది ఎమ్మెల్యేలు చీరెలు కట్టుకుని, గాజులు వేసుకుని తిరగాలని కౌశిక్ రెడ్డి మహిళలను తక్కువ చేసి మాట్లాడారు. మహిళలను అవమానించడం బీఆర్ఎస్ పార్టీ విధానమా? అనే అనుమానం ప్రజలలో వస్తున్నది. కౌశిక్ రెడ్డి మహిళలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. మీ రాజకీయ వివాదాలలోకి అనవసరంగా మా నాయకుడిని తీసుకొచ్చి మరోసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్రం నాయకులు కొడాలి రవి కుమార్ అన్నారు.

## పర్యావరణరహిత విగ్రహాలను పూజిద్దాం. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**చందానగర్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి**



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
చందానగర్ డివిజన్ పరిధిలోని సత్య ఎనక్లేవ్,దేవి హెూమ్స్, ఎస్ వి ఎస్ ఆవాస,శివాజీ నగర్, తారా నగర్, శంకర్ నగర్ సాయిరాఘవ అపార్ట్మెంట్స్ కాలనీలలో నెలకొల్పిన గణనాథుడి మండపాల వద్ద నిర్వహించిన కుంకుమార్చన,హెూమం మరియు అన్నప్రసాద కార్యక్రమంలో స్థానిక ప్రజలతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు చందానగర్ డివిజన్ ప్రజలు పై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**





**తుర్కయాంజల్ నీలగిరి వార్త (సెప్టెంబరు 14):**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధియే తమ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్క యాంజాల్ పురపాలక సంఘం పరిధిలోని రాగన్న గూడా (మన్నె గూడా), ఇంజాపూర్ గ్రామాల్లో సుమారు 11 కోట్ల 96 లక్షల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, పార్టీ ప్రెసిడెంట్ కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య, పలు వార్డుల కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఓబిసిఎస్ఓ దీక్షకు మద్దతు తెలియజేసిన భేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు బిసి కులగణన జరగాలని సత్యాగ్రహ నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈ నిరాహార దీక్షకు జై బీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొని నిరాహార దీక్షకు మద్దతు తెలపడం జరిగింది. రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ కులగనణ ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ బీసీలకు అన్యాయం జరుగుతుంటే ఏం పట్టనట్టుగా వ్యవహరిస్తుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎలక్షన్ కన్నా ముందు బీసీల రిజర్వేషన్ 42 శాతం ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని ప్రధాన డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ఆయా రాష్ట్రాల్లో బీసీ కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఉపక్రమిస్తే ఈ ఉద్యమం ఉధృతం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ప్రెసిడెంట్ కిరణ్ తెలంగాణ రాష్ట్ర సాయి కిరణ్ ప్రెసిడెంట్ శివ ముదిరాజ్ మండల్ దివాస్ రోజున న్యూఢిల్లీలో విస్తృతంగా జరిగిన ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ సమావేశంలో కేంద్ర కార్యనిర్వాక వర్గం తీసుకున్న నిర్ణయం మేరకు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీలో కులగణన కోసం ఓబిసి సత్యాగ్రహ దీక్షలను మొదలు పెడుతున్నాము. అందులో భాగంగా నేడు అనగా సెప్టెంబర్ 14వ తేదీన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఓబీసీ సత్యాగ్రహ దీక్షను ఘనంగా నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా కుల గణన చేసి బీసీలకు రిజర్వేషన్లను 52 శాతానికి పెంచాలని, దీనికి అడ్డంకిగా ఉన్న 50% సీలింగును తొలగించడానికి కావలసిన రాజ్యాంగ సవరణలు చేయాలని, అలాగే కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చెయ్యాలని, పార్లమెంట్ లో బిసిలకు 50%శాతం సీట్లను కేటాయించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ సత్యాగ్రహం




కార్యక్రమాన్ని ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు జి కిరణ్ కుమార్, జాతీయ కార్యదర్శి వసుమతి యాదవ్,సాయి కిరణ్, అలాగే తెలంగాణ అధ్యక్షులు శివ ముదిరాజ్, యూనివర్సిటీ ప్రెసిడెంట్ మల్లేష్, జనరల్ సెక్రటరీ శివ యాదవ్, ప్రవీణ్ హైద్రాబాదు సెంట్రల్ యూనివర్సిటి విద్యార్థులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తీన్మార్ మల్లన్న రిటైర్డ్ ఐపీఎస్ పూర్ణచంద్రరావు , బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజా రామ్ యాదవ్, ఈ దీక్షను సోషల్ జస్టిస్ ఫ్రెంట్ కన్వీనర్ డాక్టర్ అనిల్ జైహింద్ యాదవ్ . జై బీసీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ మారబోయిన రవి యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, బేరి రాంచందర్ యాదవ్ గారు బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ రిపోర్టర్, తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ టీం విజయ్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం అధ్యక్షులు రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నరసింహ ముదిరాజ్, సీనియర్ బీసీ నాయకులు సత్యం బాబు బెస్త, మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతేకాకుండా ఈ సత్యాగ్రహ దీక్షకు తెలంగాణలో ఉన్న ప్రజా, బహుజన, బీసీ , కుల , విద్యార్థి , మహిళా , రైతు, మేధావుల సంఘాలు, వ్యక్తులు పాల్గొనడం జరిగింది .

## సచివాలయ నగర్‌లో ఘనంగా లంబోదరుడికి పూజలు





**హయత్ నగర్ నీలగిరి వార్త (సెప్టెంబరు 14):**
ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ వనస్థలి పురంలోని సచివాలయ నగర్‌లో వైభవంగా నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వనస్థలి కార్పెంటర్ అసోసియేషన్ అధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి భక్తి శ్రద్ధలతో నిర్వహకులు పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థం ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ.. మా కార్పెంటర్ అసోసియేషన్ అధ్వర్యంలో గత 29 వ,సంవత్సరాల నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ప్రతి యేటా సుమారు 1000 మంది భక్తులు అన్నవితరణ చేయడం జరుగుతుందని, ఈ సారి ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భక్తుల కోసం వెరైటీ స్వీట్లలను తయారు చేయించి తీసుకుని వచ్చి భక్తులకు వితరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16వ,తేదీ సోమవారం ఉదయం నుంచి జరిగే స్వామి వారి ఊరేగింపు మహెూత్సవం నిమజ్జనం కార్యక్రమంలో భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేయవలసిందిగా వారు కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ తనయ నృత్యాభినయంతో పులకించిన అన్నమయ్యపురం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
అన్నమాచార్య భావనా వాహిని వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ పురస్కార గ్రహీత డా. శోభా రాజు గారి అధ్వర్యంలో ఈ శనివారం వినాయక చవితి అన్నమ స్వరార్చన స్వామి వారి సంకీర్తనలతో ఘనంగా జరిగింది. తొలుతగా విష్ణు సహస్రనామ స్తోత్రము, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమాచార్య అష్టోత్తర శతనామావళి, అన్నమ గాయత్రి అనే గురు స్తుతి తో ప్రారంభించగా, అన్నమ స్వరార్చనలో భాగంగా కుమారి శ్రీ తనయ నృత్యార్చన, మరియు స్రవంతి ఆర్ట్స్ అకాడమీ శిష్యబృందం స్వరార్చన చేశారు. ఇందులో "కు. తనయ, శ్రీవిద్య, శ్రీమతి శ్రావ్య, శ్రీనిక, సుధీశ్, మృదంగం శ్రీ పవన్ కుమార్ , గురు డా. శిరీష కాసినాధుని", కలిసి కట్టుగా, "గణేశ పంచరత్నం, ముద్దుగారే యశోద, వచ్చెను అలమేలు మంగ" అనే సంకీర్తనలకు నృత్యాభినయం చేయగా, అకాడమీ శిష్యులు సంయుక్తంగా, "వేడుకుందామా, తిరువీథుల మెరిసి, నగుమోము, ఇట్టి ముద్దులాడే" అనే అన్నమయ్య సంకీర్తనలను మధురంగా పాడి శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామివారిని భక్తి పూర్వకంగా సేవించి అందరినీ ఆనందపరిచారు. తదుపరి పద్మశ్రీ డా. శోభా రాజు ఒక అన్నమయ్య సంకీర్తనకు విశ్లేషణ ఇచ్చారు. అనంతరం



కళాకారులకు అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ డా. శోభా రాజు జ్ఞాపికను అందించారు. చివరిగా, శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళహారతి ఇచ్చి, పసందైన ప్రసాదాన్ని పంచిపెట్టడంతో కార్యక్రమం ఆద్యంతం మనోహరంగా, వైభవంగా జరిగింది.

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో నవ చైతన్యం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ఈరోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని కరుణా,కటాక్షం ప్రజలపై తప్పక ఉంటుందన్నారు .అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే గణపతి నవరాత్రులను మట్టి విగ్రహాల తోనే పూజా కార్యక్రమాలు జరుపుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అన్ని అన్నారు .విఘ్నేశ్వరునికి ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నవ చైతన్యం యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చైతన్య, వైస్ ప్రెసిడెంట్



నవీన్, అభిరామ్ ,సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీరాములు గోవర్ధన్,గణేష్ కమిటీ సభ్యులు ,స్థానిక నేతలు,భక్తులు,బస్తి వాసులు ,కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టీ పి సి సి నూతన పదవి ప్రమాణ స్వీకరణ మహెూత్సమం





**షాద్ నగర్ నీలగిరి వార్త**
15/09/2024 నాడు మధ్యాహ్నం 2.00 గంటలకు మన షాద్ నగర్ యం ఎల్ ఏ శ్రీ విర్లపల్లి శంకరన్నగారి టీ పి సి సి పిలుపు మేరకు మహేష్ గౌడ్ అన్న నూతన పదవి ప్రమాణ స్వీకారొత్సవం గాంధీ భవన్‌లో జరగనుంది కాబట్టి ఇట్టి కార్యక్రమానికి ,కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా విభాగం వారు, మరియు నాయకులు, తదితరులు పాల్గొనాలని మనవి.
ముఖ్య గమనిక: అందరూ షాద్ నగర్ ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీస్ కి ఉదయం 12:00 గంటలకి రావాలని కేశం పెట్ కాంగ్రెస్ కార్యకర్తలను కోరడమైనది.

## కామ్రేడ్ సీతారం ఏచూరి మన మధ్య లేకపోవడం నన్ను ఆవేదనకు బాధకు గురి చేసింది



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
కామ్రేడ్ సీతారం ఏచూరి . విద్యార్థి దశ నుండే. పేద ప్రజల హక్కులకై. ఉద్యమాల వైపు ఆసక్తి చూపారు సిపిఎంలో ఎస్ఎఫ్ నుండి. కేంద్ర కమిటీ సభ్యులు మరియు కేంద్ర కార్యదర్శిగా. ఎదిగినటువంటి మహా నాయకుడు. ఎమర్జెన్సీ సమయంలో చదువును పక్కనపెట్టి పూర్తిగా ఉద్యమాల వైపు వచ్చిన మహనీయుడు. సీతారాం ఎన్నో ఉద్యమాలు నడిపినటువంటి అనుభవం వల్ల నాయకుడు. ఎన్నో ప్రభుత్వాలకు ప్రజా వ్యతిరేక ఉద్యమాలతో దిగి వచ్చే విధంగా చేసిన నాయకులు. భారత రాజ్యాంగాన్ని. రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని కోరుకునే వ్యక్తి. కామ్రేడ్ ఏచూరి కి జోహార్ జోహార్. శేర్లింగంపల్లి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యాలయంలో సంస్మరణ సభ ఏర్పాటు చేయడం ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కోసం సభ్యులు. చందు యాదవ్ ఖాసిం దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షు. ఎం వెంకటేష్ ఇజ్జత్ నగర్ కార్యదర్శి. ఎస్ కొండలయ్య. డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కేశవ కుమార్. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అధ్యక్షులు ధర్మ తేజ .నితీష్ మహిళా సమాఖ్య అధ్యక్షులు టి వరలక్ష్మి. ఎం తిరుపతమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఎల్బీనగర్ నీలగిరి వార్త( సెప్టెంబరు 14):**
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియుఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హజరై శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో జిల్లాలోని నలుమూల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అబిమానాలు వేలాదిగా తరలివచ్చి ఆయన చేత కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, జిల్లా సీనియర్ నాయకులు,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్ల బాల్ రెడ్డి, 10వ, డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్ కుమార్,హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు కిసరి యాదిరెడ్డి, ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి, పరుశరామ్, ప్రభాకర్ రెడ్డి సుభాష్ రెడ్డి విజయ్ వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.